# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com




వైభవంగా ముగిసిన శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు లోపలి పేజీలో


కాకినాడ | సంపుటి:01 | సంచిక:43 | గురువారం | ఫిబ్రవరి 20, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# కొరవడిన నిఘా వ్యవస్థ..

2

-దారి తప్పిన పత్రికా వ్యవస్థ ..అంధకారంలో ప్రజావ్యవస్థ..

-అరాచకాలు నిలయంగా నవ్యాంధ్ర..

-ఆర్భాటాలు తప్ప ఆచరణలో లేని అధికార వ్యవస్థ

-పోలీసు వైఫల్యమా లేక ఆంక్షలు అడ్డు వస్తున్నాయా..

-వ్యవస్థలో మార్పు దేనికి సంకేతం..

-ఫ్రెండ్లీ పోలీస్ అన్నారు...నేరాలు పెరుగుతున్నాయి..

-ఖాకీ తలుచుకుంటే కట్టడి చేయలేరా..

-ఖాకీల కాళ్లకు సంకెళ్లు వేస్తున్నదెవరు..

-ఖద్దరుతో ఖాకీ కీచులాట చేయలేక పోతుందా..

-కోర్టుల భయంతో ఖాకీలు కామ్ అవుతున్నారా..

-లాఠీలకు పనిలేకుంటే.. లా అండ్ ఆర్డర్ సరిగా ఉంటుందా..

-నాడెందుకు అలా..నేడెందుకిలా అవుతోంది

-న్యాయమన్నది ఎవరికి సొంతం ఒకరికి న్యాయం అంటే ఇంకొకరికి అన్యాయం అనడం ఆనవాయితేగా..

-అన్యాయానికి ఆర్భాటం ఎక్కువ.. న్యాయానికి నిట్టూర్పెక్కువ..

-ఏది జరిగినా ఖాకీ కే కలవరపాటు..

-ఖాకీ లేక పోతే కంటిమీద కునుకు రాదు...

-మరి కసాయిల పనులుకు కళ్ళెం వేయకూడదు..

-కేసులు కడితే ఓ గోల... కట్టక పోతే ఇంకొకగోల..

-ఈ గోలలకు గొడ్డలి పెట్టు పెట్టేదెవరు..

-ఐపీఎస్ లు ఆలోచనలు చేస్తే సరిపోదా..

-మసక బారుతోంది పోలీస్.. ఓ పోలీసన్న ఓ సారి ఆలోచించన్నా..



# ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం

-దావోస్‌లో జరిగిన చర్చల్లో భాగంగా ఎపికి వచ్చిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు

-ప్రకృతి వ్యవసాయంపై రైతు సాధికార సంస్థతో కలిసి పనిచేసేందుకు త్వరలో ఒప్పందం

-సాగు, ఉత్పత్తి, సాకేంతికత, మార్కెటింగ్ వంటి అంశాల్లో సాయం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29 నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి..తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది.

మిగతా 2లో



# మురళీ మీ మాయలే వేరయా..!!

-పేదవాడు పెద్ద షెడ్ వేసుకుంటుంటే..

-పలుకుబడి పెద్ద స్థాయిలో ఉంటే..

-పది వేలు కడితే చాలని అంటుంటే..

-అనూహ్యంగా మలుపు తిప్పిన ప్లానింగ్ సెక్రటరీ..

-వీరు ఉద్యోగం చేస్తున్నారా..మధ్య వర్తిత్వం చేస్తున్నారా ..

-అక్కడెందుకు కూల గొట్టారో..

-ఇక్కడెందుకు అనుకూలంగా ఉన్నారో..

-వీరి చిత్ర విచిత్రాలు చూస్తుంటే సితార సెంటర్ చిర్రెత్తి పోతుంది..

-ఇంత నీచమా అన్న అనుమానాలు వ్యక్తమవుతుంటే..

-ఫిర్యాదు ఐడి వెనక్కి తీసుకోవాలని అడిగిస్తుంటే..

-తిలా పాపం తలా పిడికెడు అన్నట్టుగా..

-గంధం నే మరిపిస్తున్న మురళీ కృష్ణుడు..

-ఇంకెన్ని ఘోరాలు చూడాలో ఈ బెజవాడలో..

-భవానిపురం షెడ్ ల లీలలే వేరయా..

-కమిషనర్ గారు మీకు సలామ్ ...

-ఏమిటీ నిర్మాణాలు...

ఎందుకింత అక్రమం

పూర్తి వివరాలు రేపటి సంచికలో..

# తెగుళ్లతో రాష్ట్రంలో మిర్చి దిగుబడి తగ్గింది

2

-ప్రభుత్వ నిర్లక్ష్యంతో మద్దతు ధర పడిపోయింది

-రాష్ట్రంలో ఇప్పుడు ఏ పంటకు మద్దతు ధర లేదు

-అయినా పట్టించుకునే నాథుడే లేడు

-రైతులను దళారులకు అమ్మేసిన చంద్రబాబు

-వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో వ్యవసాయానికి పెద్దపీట

-రైతుల జీవితాల్లో వెలుగులు నింపాం

-ఆర్బీకేల ద్వారా రైతులను చేయి పట్టుకుని నడిపించాం

-విత్తనం మొదలు పంటల అమ్మకం వరకు తోడుగా ఉన్నాం

-5 ఏళ్లలో రూ.65వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేశాం

-ఈ ప్రభుత్వంలో పంటలకు మద్దతు ధర లేదు

-నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా లేదు

-కూటమి ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ నిర్వీర్యం అయింది

-రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

-వెంటనే కనీస మద్దతు ధరలు ప్రకటించాలి

-రైతులను ఆదుకోకపోతే తీవ్ర పరిణామాలు

-వైయస్ జగన్ హెచ్చరిక



2 గురువారం ఫిబ్రవరి 20 2025

ప్రజాభూమి

## తిరుపతిలో మంత్రి నారా లోకేశ్ పర్యటన

ప్రజాభూమి|ప్రతినిధి,తిరుపతి:-



టీడీపీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేత అని అన్నారు మంత్రి నారాలోకేష్. తిరుపతిలో పార్టీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. పనిచేసే వారిని పార్టీలో ప్రోత్సహిస్తామని చెప్పారు.

## ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం

మొదటిపేజీ తరువాయి

మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేం దుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థల కు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరిం చారు. ప్రకృతి వ్యవసాయంలో ఎపితో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు. ఈ క్రమంలో నాడు చంద్రబాబుతో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఎపికి వచ్చి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశం అయ్యారు. దావోస్ సమావేశానికి కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చిం చారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్-టు-ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడనున్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభు త్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరిం చారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని....ఆరోగ్యంపై శ్రద్ధపె రుగుతోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫి కేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని అన్నారు. ఆ దిశగా తాము రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రకృతి సేద్యం తన కల అని చెప్పిన సిఎం....రైతుల్లో చైతన్యం తెచ్చి అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం అని అన్నారు. దీనికి సహకరించాల్సిందిగా ఆ సంస్థల ప్రతినిధులను కోరారు.

## తెగుళ్లతో రాష్ట్రంలో మిర్చి దిగుబడి తగ్గింది

ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు:

కనీస మద్దతు ధర కూడా దక్కక, తీవ్రంగా నష్టపోతూ నానా అగచాట్లు పడుతున్న మిర్చి రైతులకు అండగా నిలుస్తూ, గుంటూరులోని మిర్చియార్డును మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సందర్శించారు. యార్డులో మిర్చి రైతులను కలుసుకున్న ఆయన, వారి సమస్యలు, అగచాట్లు ఆరా తీశారు. ఒకవైపు రైతులు, మరోవైపు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి రావడంతో గుంటూరు మిర్చియార్డు క్రిక్కిరిసి పోయింది. అయితే ఆ స్థాయిలో మిర్చి యార్డు ప్రాంతం అంత సందడిగా మారినా, సాక్షాత్తూ మాజీ సీఎం అక్కడ పర్యటిస్తున్నా.. ప్రభుత్వం కనీస భద్రత చర్యలు చేపట్టలేదు. పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయలేదు. వైయస్ జగన్ గుంటూరు పర్యటనలో అడుగడుగునా, ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపింది.కష్టాల్లో ఉన్న తమను పరామర్శించేందుకు వచ్చిన శ్రీ వైయస్ జగన్‌ను చూసిన మిర్చి రైతులు, తమ గోడు వెళ్లబోసుకున్నారు. బాధలు చెప్పుకున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో పడుతున్న కష్టాలను మిర్చి రైతులు వివరించారు. వారి కష్టాలు, బాధలు సావధానంగా విన్న ఆయన, వారికి ధైర్యం చెప్పారు.కళ్లు మూసుకున్న సీఎం: రాష్ట్రంలో రైతుల కష్టాలను సీఎం చంద్రబాబు అస్సలు పట్టించుకోవడం లేదు. సచివాలయానికి, సీఎం ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న గుంటూరు మిర్చియార్డులో రైతులు పడుతున్న అవస్థలు చంద్రబాబునాయుడుకి అర్ధం కావడం లేదు. ఆయనకు రైతుల కష్టాలు కనిపించినా కళ్లు మూసుకున్నారు. వారిని మరిన్ని కష్టాల పాల్జేస్తున్నారు. గుంటూరు మిర్చియార్డులో ఇప్పుడు మిర్చి పంటకు కనీసం రూ.10 వేలు, రూ.11 వేల ధర కూడా రావడం లేదు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితుల్లో రైతులు ఉన్నారు. ఒకవైపు తెగుళ్ల తాకిడితో మామూలుగా 20 క్వింటాళ్లకు పైగా రావాల్సిన దిగుబడి కాస్తా ఇవాళ 10 క్వింటాళ్ల నుంచి 15 క్వింటాళ్లకు పడిపోయింది. మరోవైపు గత ఏడాది వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.21 వేల నుంచి రూ.27 వేలు ధర పలికిన మిర్చిని ఇవాళ కనీసం రూ.10 వేల నుంచి రూ.11 వేలకు కూడా కొనే నాధుడు లేకుండా పోయాడు. రైతులకు పెట్టుబడి కింద కనీసం రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షలు ఖర్చు అవుతుంది.అటు తెగుళ్లతో తగ్గిన దిగుబడి. ఇటు రేటు లేక అమ్ముకోలేని పరిస్థితులతో రైతులు బ్రతుకు దుర్భరంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా కందులు, పెసర, మినుములు, టమోట, ప్రత్తి ఇలా ఏ పంట తీసుకున్నా రైతులకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు రైతులను దళారీలకు అమ్మేశాడు. పంటలకు మద్దతు ధర రావడం లేదు. మరోవైపు వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతుల జీవితాల్లో వెలుగులు చూడ్డానికి ప్రవేశపెట్టిన సంస్కరణలు ఏవీ ఈరోజు కనిపించడం లేదు. గ్రామాల్లో ఆర్బీకే వ్యవస్థ, ఈ–క్రాప్ విధానం నిర్వీర్యం అయిపోయాయి. దీంతో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. గతంలో గ్రామాల్లో రైతులను చేయి పట్టుకుని నడిపించేలా ఆర్బీకేల ద్వారా పంటల కొనుగోలు జరిగేవి. ఈ–క్రాప్ కింద నమోదు చేసుకున్న ప్రతి రైతుకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా, ఆర్బీకేల్లో పోస్టర్లు కనిపించేవి. గిట్టుబాటు ధరల కంటే తక్కువ రేటుకు ఏ రైతు తన పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చేది కాదు. ఒకవేళ అలా అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏ రైతుకైనా వస్తే.. ఆ రైతు ఆర్బీకేకి వచ్చి రిజిష్టర్ చేసుకుని, టోల్‌ఫ్రీ నెంబర్ 1907 కు ఫోన్ చేస్తే చాలు వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆ రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసేది.ఆ రోజుల్లో ధాన్యం సేకరణకు ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేసి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించే ప్రయత్నం చేస్తే.. ఇవాళ ధాన్యం కొనుగోళ్లలో ఏ రైతుకూ కనీస గిట్టుబాటు రాలేదు. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.7 వేల కోట్లకు పైగా ఖర్చు చేసి ప్రతి రైతునూ ఆదుకున్నాం. ఇవాళ రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించాలన్న ఆలోచన లేదు, ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేయాలన్న ఆలోచన లేదు. ఒక నెంబరుకు ఫోన్ చేస్తే ప్రభుత్వం స్పందిస్తుందన్న నమ్మకం రైతులకు కనిపించడం లేదు. ఆర్బీకేలు, వాటికి అనుసంధానంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లతో సహా ప్రతి వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. గతంలో ఎవరైనా కల్తీ విత్తనాలు అమ్మాలను కుంటే ప్రభుత్వం ఉందని భయపడే పరిస్థితి నుంచి ఇవాళ ప్రభుత్వమే యథేచ్ఛగా దగ్గరుండి ఆర్బీకేల ద్వారా ఎరువులు, విత్తనాల సరఫరా నిలిపివేసే కార్యక్రమం చేసింది. ఇవాళ రైతులు ఎరువులు కొనాలంటే ప్రైవేటు డీలర్ల దగ్గర కొనాల్సి వస్తుంది. వాళ్లు కనీసం రూ.100 నుంచి రూ.400 అధికంగా బ్లాకులో అమ్ముతున్నారు. క్వాలిటీ కంట్రోల్ చేసే విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిండి. గతంలో ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అమ్మే పరిస్థితి ఉంటే.. ఇవాళ నాణ్యమైనవేవీ రైతులకు రాకుండా పోతున్న పరిస్థితి నెలకొంది. పెట్టుబడి సాయం కింద పీఎం కిసాన్ కాకుండా ప్రభుత్వం తాము ఇస్తామన్న రూ.20 వేలు ఇవ్వకుండా రైతులను మోసం చేసింది. రైతులకు సున్నావడ్డీ కూడా రావడం లేదు. రైతులు ప్రతి విషయంలో నూ నష్టపోతున్న పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లుతెరిచి రైతులకు పెట్టుబడి సహాయం సాయం చేయాలి. ప్రతి విషయంలోనూ రైతులు ఈ ప్రభుత్వంలో నష్టపోయిన నేపథ్యంలో చంద్రబాబునాయుడు ఇప్పటికైనా కళ్లు తెరిచి గుంటూరు మిర్చియార్డుకు రావాలి. రైతుల కష్టాలను తెలుసుకుని వారికి కనీస గిట్టుబాటు ధర వచ్చే విధంగా చంద్రబాబునాయుడు నిలబడకపోతే రాబోయే రోజుల్లో తీవ్రమైన పరిణామాలుంటాయని రైతుల తరపున హెచ్చరిస్తున్నాను. ప్రతిపక్ష నాయకుడు ఇక్కడికి వచ్చి రైతులతో మాట్లాడే ప్రయత్నం చేస్తుంటే.. కనీస పోలీసు భద్రత కూడా ఇవ్వని పరిస్థితి కనిపిస్తోంది. నేను చంద్రబాబునాయుడుకి చెబుతున్నా.. ఎల్లకాలం ఈ ప్రభుత్వం ఉండదు. రేపు మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే మాదిరిగా పోలీసు భద్రత తీసేస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేసుకోవాలి. మీరు చేస్తున్నది కరెక్టా? కాదా? ఆలోచన చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాన"ని వైయస్ జగన్ అన్నారు



## గొల్లపూడిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

ప్రజాభూమి ప్రతినిధి

జి.కొండూరు



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని తెలుగుదేశం, జనసేన, బీజేపీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. ఇంటింటికి తిరిగి పట్టభ ద్రుల ఓట్లను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ,గత ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యా యుల్ని నాడు-నేడు ముసుగులో వేధింపులకు గురిచే సిందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక వారి దృష్టి మొత్తం విద్యార్థుల జీవితాలు తీర్చిది ద్దడంపైనే నిలిపేలా చర్యలు తీసుకుందన్నారు. అలాగే పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు క్రియాశీలకంగా వ్యవహరించాలని, వారి సేవలు భావితరాలతో పాటు, రాష్ట్రానికి కూడా ఎంతో అవసరమన్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వ్యక్తిత్వం, అనుభవం ఉపాధ్యాయులకు బాగా తెలుసునన్నారు. ఆయన ప్రజలకోసం పనిచేసే వ్యక్తి అని,ప్ర భుత్వ ఉపాధ్యాయులను గత ప్రభుత్వం హీనంగా చూసిందని,యాప్ ల పేరుతో.. నాడు-నేడు ముసుగులో వారిని మానసికంగా, శారీరకంగా వేధించిందన్నారు.అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దడంతో పాటు, రాష్ట్ర భవిష్యత్ కోసం ఎంతో కృషి చేస్తోందన్నారు. అందుకే పట్టభద్రులను కూడా ఉపాధ్యాయులు చైతన్య పరిచి ఆలపాటి రాజాని అఖండ విజయానికి సహకరించాలని కోరారు.ముఖ్యంగా మైలవరం నియో జకవర్గంలో 13,510 మంది పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని,వీటిలో తొలి ప్రాధాన్యత ఓటును 1 అంకె వేసి ఆలపాటి రాజా కి భారీ మెజారిటీ ఇవ్వాలని ఎమ్మెల్యే వసంత విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



ప్రజాభూమి పలాస:

రాజాధిరాజా చత్రపతి శివరాయ దుర్గాధిపతి కోటి గజ అశ్వపతి సువర్ణరత్నం శ్రీపతి అష్టావధాన జాగ్రత్త అష్ట ప్రదాన వేష్టిత న్యాయ అలంకార మండిత శాసస్త్రా శాస్త్ర పరంగాత రాజనీతి దురంధర ప్రౌడ సింహాసన ద్వీస్వర ప్రౌడ సింహాసన ధీశ్వర రాజాధిరాజా మహారాజా శ్రీమత్చత్రపతి శివాజీ మహారాజ్ పూర్తి పేరు శివాజీ రాజే సహజీరా జె బోస్లే శివాజీ మహారాజ్ 1630 ఫిబ్రవరి 19న శివనేరికోట (మహారాష్ట్ర) లో జన్మించారు శివాజీ మహారాజ్ తల్లి పేరు జి జిజీయా బాయ్ జాదవ్ మరియు తండ్రి పేరు సాజి బోస్లే శివాజీ మహారాజ్ 1640 మే 14న వివాహం చేసుకున్నారు శివాజీ భార్య పేరు సాయి బాయి నిమ్బాల్కర్ శివాజీ చిన్నతనం నుండి అనేక కళలో నిష్ఠాతులు ధైర్యవంతుడు మరియు గొరిల్లా యుద్ధ వీరుడు 1674 జూన్ 6న జరిగిన యుద్ధంలో శివాజీ మొగలను ఓడించాడు శివాజీ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారు శివాజీ మహారాజ్ పట్టాభిషేకం 1674లో రాయగడలో జరిగింది చత్రపతి శివాజీ హిందూ మహారాజ్ మరియు గొప్ప దేశభక్తుడు భారతదేశంలో అశోకుడు బుద్ధుడు మౌర్య వంటి రాజులకు పెద్దపెద్ద రాజ్యాలు ఉన్నప్పటికీ ప్రజలందరూ చత్రపతి శివాజీ మహారాజ్ని దేవుడిగా ఎందుకు పూజించారు చత్రపతి శివాజీ భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన పేరు వింటే భారతావని పులకించిపోతుంది మొగలులు దాడుల నుంచి హిందూ మతాన్ని హిందూ ధర్మాన్ని హిందూ సంస్కృతిని రక్షించిన ఘనత ఆ మరాఠాయోధుడికి దక్కుతుంది దొంగతనాలు దోపిడీలు దేవాలయాలను దోచుకోవడం బలవంతపు మతమార్పులు జరుగుతున్న రోజుల్లో ఒక హాంపర్ నీ క్రియేట్ చేసి అందరూ క్షేమంగా ఉండేలా చేసిన వాడే శివాజీ శత్రువు స్త్రీని కూడా తల్లిలా భావించే వాడే ఛత్రపతి శివాజీ శివాజీ 1630 ఫిబ్రవరి 19న పూణే జిల్లాలో జోహార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో సహజీ జిజియాబాద్ దంపతులకు జన్మించారు వీరు మహారాష్ట్రలో ఉండి వ్యవసాయం చేసుకునే బోస్లే కులానికి చెందినవారు శివాజీ తల్లి దివ్య భాయ్ యాదవ క్షత్రియ వంశానికి చెందిన ఆడపడుచు ఆమెకి చిన్నప్పటి నుంచి ఎవరైనా హిందూమతం గురించి కానీ హిందూ ధర్మం గురించి కానీ హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన కించపరిచిన అస్సలు సహించేది కాదన్నారు.



## కొరవడిన నిఘా వ్యవస్థ..

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

నిఘా వ్యవస్థ మానిటర్లు ప్రజా రవాణా టెర్మినల్స్ ప్రాంగణాలను పర్యవేక్షించడం, నేరాలు లేదా అవాంతరాలను గుర్తించడం, క్లోజ్డ్-సర్క్యూట్ టెలివిజన్ మానిటర్లను ఉపయోగించడం మరియు దిద్దుబాటు చర్య అవసరం గురించి అధికారులకు టెలిఫోన్ ద్వారా తెలియజేయడం వంటి విధులను నిర్వర్తిస్తారు. రవాణా సౌకర్యాల సైట్‌ల యొక్క వరుస వీక్షణలను ప్రసారం చేసే టెలివిజన్ స్క్రీన్‌లను ఒక మానిటర్ గమనిస్తుంది. సంఘటన జరుగుతున్న ప్రదేశం యొక్క నిఘాను నిర్వహించడానికి మానిటర్ హోల్డ్ బటన్‌ను నొక్కుతుంది మరియు అంతరాయం కలిగించే కార్యకలాపాల స్థానాన్ని అధికారులకు తెలియజేయడానికి పోలీసులకు లేదా ఇతర నియమించబడిన ఏజెన్సీకి ఫోన్ చేస్తుంది. రిసెప్షన్‌ను మెరుగుపరచడానికి అవసరమైనప్పుడు మానిటర్ నియంత్రణలను సర్దుబాటు చేస్తుంది మరియు పరికరాల పనిచేయకపోవడం యొక్క మరమ్మతు సేవను తెలియజేస్తుంది. ఉద్యోగాల సంఖ్య తగ్గినప్పటికీ, యునైటెడ్ స్టేట్స్‌లోని కొన్ని ప్రాంతాలలో ఉద్యోగం ఇప్పటికీ ఉంది. ఇలాంటి నిఘా వ్యవస్థ నవ్యాంధ్ర ప్రదేశ్ లో ఉందా ఉంటే ఆంధ్రులకు అతిముఖ్యమైన అమరావతి కి అనుసంధానం గా ఉన్న కనకదుర్గమ్మ వెలసిన బెజవాడలో ఎందుకు కొరవడిందనే సందేహా లు వ్యక్తమవుతున్నాయి. చీమ చిటుక్కుమంటేనే చలించే నిఘా అధికారులు పోలీసు అధికారులును కించ పరుస్తూ గ్యాంగ్ లంటూ గబ్బు కూతలు కూస్తుంటే గమ్మున ఉన్నారా లేక మకెందుకులే అని మౌనం వహిస్తున్నారా అన్నది అర్థం కావడం లేదు. పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పా రు పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు.ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధుడు నార్ల. ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయతీగా, నిర్భీతిగా ఉండాలని కోరే మేటి పాత్రికేయుడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని కుండ బద్దలుగొట్టినట్లు చెప్పడం నార్లవారికే చెల్లింది. "ఏ ఎండకు ఆ గొడుగు పట్ట నేర్చినవాడు ఏమైనా కావచ్చునేమో కానీ, నిజమైన ఎడిటర్ కానేకాడు." అని నిష్కర్షగా చెప్పేవారు నార్ల. ఇలాంటి పత్రికా వ్యవస్థ పతనావస్థకు చేరి పరువు తక్కువ పనులను ప్రత్యేకంగా ప్రచురిస్తూ ప్రజాస్వామ్యం లో పోలీసు కున్న పరువు ను పదే పదే దిగజార్చే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో అసలు ఏమి జరుగుతుందని లోతుగా విచారణ చేసి అధికారుల కు సమగ్ర నివేదిక ఇవ్వలేక ఈ నిఘా వ్యవస్థ ఉందా లేక నిద్రాణంలో ఉందా అన్నది అవగతం కాక ఆయా ప్రాంత ప్రజలు అల్లాడి పోతున్నారు.కొండల్లో అక్రమాలకు పాల్పడి అన్యాయం చేస్తూ అభలను హింసిస్తూ ఉంటే అయ్యా కాపాడండని అంటే అక్కడికి వెళ్లి అంతా పరిశీలించి కేసు కడితే ఆ వార్తను ప్రచురించడం కూడా నేరమని అవాకులు చవాకులు పేలుతూ సమాజానికి మూల స్టాంభమైన మీడియా పోలీస్ వ్యవస్థను కించ పరిచేలా చేస్తున్న ఆ అనకొండ ను ,ఆ ఆనకొండ వెనుక ఉన్న కర్రె కొండ ను ఏమి చేయక పోయినా పర్వాలేదు కానీ రెండు వ్యవస్థల పరువును బజారు కీడుస్తున్న వారిపై సమగ్ర నివేదిక ఇస్తే ఇలాంటి అవాకులు చవాకులకు ఆస్కారం లేకుండా పోతుందనే భావన వ్యక్తమవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో జరుగుతున్న నేరమయ సంఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆందోళన చెందుతూ ఎంతో అభివృద్ధి చెందాల్సిన నవ్యాంధ్రప్రదేశ్ నేరాంధ్రప్రదేశ్ గా ఉండకూడదని అనేక రకాల చర్యలు చేపట్టాలని సోషియల్ మీడియా అరాచకాలపై క్యాబినెట్ సబ్ కమిటీ వేసినా కూడా కింత మంది పోలీసు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నెరమయ సంఘటనలు ఎక్కువ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఒక వ్యక్తి పత్రికా సంపాదకుడి అవతార మెత్తి సంపాదన అంటే ఎలా ఉంటుందో చూపిస్తూ అమాయక ప్రజల ఆస్తులు దోచుకోవడానికి ,అనేక అక్రమాలు అన్యాయాలు చేస్తే ఇబ్రహీంపట్నం పట్నం నుండి భవాని పురం వరకు కేసులు నమోదుఅయ్యిన కూడా ఎ లాంటి మార్పు లేక పోగా స్వయానా సిపి రాజశేఖర్ బాబు హెచ్చరిస్తున్నా కూడా పేపర్ మార్ఫింగ్ ,సోషియల్ మీడియా వేదికగా సమాజ హితం కానీ విదంగా రోత కూతలు కూస్తే అయ్యా పరిశీలించి తగు చర్యలు తీసుకోండని స్పందనలో పిర్యాదు, నేరుగా పిర్యాదు చేసిన గుణదల,మాచవరం పోలీసులు ఆడిన ఆటలో ఓ కుటుంబం తల్లఢిల్లీ పోతుంది. అన్ని ఆధారాలు ఇచ్చిన అలసత్వం వహించడం వలన నేడు మళ్ళీ బెజవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పోలీసులు పరువు దిగజార్చే ప్రయత్నాలు జరుగుతున్న ఎవరికి పట్టనట్లు ఉన్నారా లేక వీరికేమి పట్టదా అన్న ధర్మ సందేహం కలుగుతోంది. సమాజ శ్రేయస్సు కోసం అన్యాయం జరిగితే పోలీసుల ను సంప్రదించడానికి ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఏకంగా పోలీసు వ్యవస్థ నే ధిక్కరిస్తున్న వైనం చూస్తే అచ్చర్యం కలుగుతొంది.ఒకప్పుడు పోలీసు అంటే ఫ్యాన్టు లు కూడా తడిచి పోయేవి.ఇప్పుడు పోలీసు అంటే ఫోన్ లోనే సమాధానం చెప్పి హాయిగా కుర్చీలో కూర్చుని వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వాలు తీసుకు వస్తున్న సంస్కరణ లు అమాయక ప్రజలకు ఏమాత్రం ఉపయోగ పడుతున్నాయనేది పక్కన బెడితే అవినీతి పరులకు హాయిని ఇస్తున్నాయనే అనేది మాత్రం నిత్య సత్యం గా ఉంటుంది. లేక పోతే ఏ సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లో నే అతి తక్కువ మంది లాఠీలు చేతభూనితే వందల మంది మౌనంగా ఉండేవారు.నేడు వందల మంది పోలీసులు ఒక్క అరాచక శక్తిని అనగద్రొక్కేయ డానికి ఆలోచన చేస్తున్నారంటే ఖాకీలకు కాళ్లకు ఆంక్షలు అడ్డువస్తున్నాయా లేక కోర్టుల భయం పట్టుకుందా లేక ఇంకేదయిన కారణాలు ఉన్నాయా అనేది అర్థం కావడం లేదు.రాయలసీమ రక్త చరిత్రను నామరూపాల్లేకుండా చేసి బెజవాడ రౌడీయిజం ను తరిమి కొట్టి న ఐపీఎస్ లు ఉన్నా కూడా అక్షర జ్ఞానం లేని ఆజ్ఞానులు పత్రిక ముసుగులో చేస్తున్న అన్యాయపు పనులు కు ఎందుకు ఫుల్ స్టాప్ పెట్టలేక పోతున్నారో ఓ పోలీసన్న ఆలోచించన్న అన్న అర్థనాదాలు వినిపించముందే విశాల దృక్పథంతో చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు

**టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు గురువారం దేశ రాజధాని ఢిల్లీ పర్యటనకు బయల్దేరి వెళ్లారు. ఢిల్లీలో గురువారం జరిగే ఓ కీలక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఇందుకోసం గురవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని కూడా వాయిదా వేశారు. చంద్రబాబు హస్తిన నుంచి తిరిగి రాగానే... కేబినెట్ భేటీని నిర్వహిస్తారని తెలుస్తోంది.**

## ఉండవెల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఉచిత మంచినీళ్లు ట్యాంకు ప్రారంభం



ప్రజా భూమి, జీలుగుమిల్లి

ఉచిత మంచినీళ్ల ట్యాంకును ఈ ప్రాంతపు ప్రజల కోసం ప్రారంభించినట్లు టిడిపి జిల్లారైతు ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం అన్నారు. తన తండ్రి ఉండవల్లి సత్యనారాయణ ఈ ప్రాంతంలో సుపరిచితులని ఆయన జ్ఞాపకార్థం ఈ మంచినీళ్ల ట్యాంకును ప్రారంభించినట్లు చెప్పారు. ఇటీవల వివాహక కార్యక్రమాలు, ఇత్యాది కార్యక్రమాలకు ఏజెన్సీ ప్రాంతంలో అవసరం ఎంతైనా ఉందని ఈ ట్యాంకులు ప్రారంభించినట్లు చెప్పారు. ఈ ప్రాంతంలోని స్వర్ణ వారి గూడెం, మలగలంపల్లి, టి గంగను గూడెం పరిసర ప్రాంతాల ప్రజలు అవసరార్థం ఉపయోగపడుతుందని, ఈ ప్రాంతపు ప్రజలు వాడుకోవాలని కోరారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిక్కిని సత్యనారాయణ, బిక్కిన వెంకటేశ్వరరావు, (పెద్దబ్బులు )బిక్కిన రమణ,32 రైతు సంఘం క్లస్టర్ మెంబర్ పిన్నమనేని శ్రీనివాసరావు,వేగి వెంకటేశ్వరరావు (చిన్నబ్బులు) పిన్నమనేని రమేష్ ,సింహాద్రి శ్రీనివాసరావు, కటారి రాఘవులు, య%శీ%ద్రపాటి వీర్రాజు,వల్లభనేని సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీ పోలవరం సమస్య కలెక్టర్ దృష్టికి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల పరిధిలోని వి.ఆర్.పురం బీసీ కాలనీ పోలవరం సమస్యలో భాగంగా లాడార్ సర్వే చేసి, మొత్తం 209 కుటుంబాలకు సర్వే చేయాలని కోరుతూ, బీసీ కాలనీ వాసులు బుధవారం చింతూరు ఐటీడీఏ పీఓ ఆఫిస్ వద్ద పాడేరు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నీ కలిసి వారి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. గతంలో మొత్తం 209 కుటుంబాలలో 111 కుటుంబాలు లాడర్ సర్వేలో ఉన్నాయని, 98 కుటుంబాలు ముంపులో లేవని స్పెషల్ కలెక్టర్ తెలపగా 2006/2022 వరదలకు మొత్తం కుటుంబాలు ముంపునకు గురి అయ్యాయని లాడర్ సర్వేలో అవక తవకల వలన కొంత మేరకు గురవుతుందని బీసీ కాలనీ ప్రజలు ఆందోళన మొదలైంది. దీని విషయమై బుధవారం చింతూరు ఐటిడిఏ ఆఫీస్ నందు పాడేరు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి సమస్యల వినతి పత్రం అందజేసి, సమస్యను వివరించడం జరిగింది. లాడర్ సర్వే చేసి పూర్తి కుటుంబాలకు న్యాయం చేయాలని బీసీ కాలనీ గ్రామవాసులు కోరారు. దీనికి కలెక్టర్ స్పందించి త్వరలో లాడర్ సర్వే చేయిస్తానని మాట ఇచ్చారని బీసీ కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగి విష్ణుమూర్తి, మోదుగు వెంకన్నబాబు, గడ్డం కృపారావు, మోదుగు నాగేశ్వరరావు, కోట్ల శ్రీనివాస్, ములకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి గ్రామపంచాయతీ లోని నిర్వాసితుల సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని శ్రీరామగిరీ పంచాయితీ పరిధిలోని పోలవరం పంచాయితీ నిర్వాసిత నాలుగు గ్రామాల ప్రజల సమస్యలపై, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ గుండెపూడి లక్ష్మణరావు, చింతూరు ఐటీడీఏ వద్దకు వచ్చిన కలెక్టర్ దినేష్ కుమార్ ని బుధవారం కలిసి సమస్యల పై వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ మొదటి 41.15 కాంటూరులో పూర్తిగా ముంపుకు గురయ్యే మా శ్రీరామగిరి గ్రామ పంచాయితిలోని నాలుగు గ్రామాల ప్రజల నిర్వాసితుల యొక్క సమస్యలు చాలా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న ఆర్ ఆర్ ప్యాకేజి చెల్లించాలనీ, నోటిఫికేషన్ నాటికి అర్హులు అయిన కుటుంబాలను ఆర్ & ఆర్ జాబితాలో నేటికి చేర్చలేదు. ఆయా కుటుంబాలను ఆర్ & ఆర్ జాబితాలో చేర్చి ఆర్ &ఆర్ ప్యాకేజీ పునరవాసం కల్పించాలనీ, గిరిజనులు సాగుచేస్తున్న డిఫారం పట్టా భూములకు నష్టపరిహారం మరియు భూమికి భూమి ఇవ్వాలనీ తెలిపారు. అలాగే కొండ రెడ్డి ప్రజలు సాగుచేస్తున్న పోడు భూమికి భూమి ఇవ్వాలనీ, నేటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులను గుర్తించి ఆర్ & ఆర్ మరియు పునరవాసం కల్పించాలనీ, అసంపూర్తిగా ఉన్న పునరవాస కాలనీలను పూర్తిచేసి, పూర్తి సౌకర్యాలు కల్పించాలనీ, ఆర్ & ఆర్ జాబితాలో పేరు నమోదు అయి చనిపోయిన వారికి ప్యాకేజి నిలుపుదల చేసారు. తక్షణమే వారి కుటుంబాలకు ప్యాకేజీ చెల్లించాలనీ కలెక్టర్ కు వినతి పత్రం అందించామని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారనీ అన్నారు.

## అశోక్ కుటుంబానికి అండదండలు అందిస్తాం

ప్రజా భూమి, కామవరపుకోట



పార్టీకి అండదండలు అందించే ప్రధాన వ్యక్తిని కోల్పోయామని ఆయన లోటు తీర్చలేనిదని దూల నాగేశ్వరావు అన్నారు.స్వర్గీయ మేడవరపు అశోక్ బాబు కుటుంబాన్ని పరామర్శించడానికి విచ్చేసిన ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వరావు కామవరపుకోట మండల అధ్యక్షురాలు మేడవరపు విజయలక్ష్మి కి భరోసా ఇచ్చారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కడిమి రమేష్ , మండల పార్టీ అధ్యక్షులు మిడతా రమేష్ బాబు, ఉప సర్పంచ్ నాయుడు రంగబాబు , సొసైటీ మాజీ అధ్యక్షులు సాయన కనకరాజు , తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల గెలుపు... పట్టభద్రుల జీవితాలకు వెలుగు

### - ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి, రాజమహేంద్రవరం :

అధికార కూటమి ప్రభుత్వం తరపున త్వరలో జరగనున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపుతో పట్టభద్రుల జీవితాలు బంగారు భవిష్యత్తు వైపు మలుపు తిరుగుతాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని మోరంపూడి ఎల్ఐసీ ప్రాంతం, శ్రీనగర్, వివెల్ పురం తదితర ప్రాంతాల్లో పరిశీలకులు బోళ్ళ వెంకట కృష్ణ ప్రసాద్తో కలిసి పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని గ్రాడ్యుయేట్లను కలుసుకుని వారికి కరపత్రాలు, నమూనా బ్యాలెట్ పేపర్లు అందచేసి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన విజయానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. డీఎస్సీ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం తమ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. విజ్ఞాన వంతుడు పేరాబత్తులను శాసన మండలికి పంపించడం వల్ల నిరుద్యోగ యువత, గ్రాడ్యుయేట్ల సమస్యలను మండలిలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణం, దేశాభివృద్ధికి బాధ్యత విద్యార్థులదే

### ఓఎన్ జి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాంతను దాస్.


ప్రజాభూమి,బుట్టాయగూడెం.



భవిష్యత్తులో సమాజ అభివృద్ధి, దేశ భవిష్యత్తుకు విద్యార్థులదే కీలక బాధ్యత అని రాజమహేంద్రవరం, ఓ ఎన్ జి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సెట్ మేనేజర్ శాంతనుదాస్ అన్నారు. మండలంలోని బూసరాజుపల్లి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో బుధవారం ఓఎన్జిసి సామాజిక బాధ్యత పథకం కింద షేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గవర్నమెంట్ రిజర్వేషన్ సిస్టం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాంతనుదాసు మాట్లాడుతూ విద్యార్థులలో క్రియేటివిటీ, అవేర్ నెస్ అభివృద్ధి చెందాలని అన్నారు. జాతి నిర్మాణం, సమాజాభివృద్ధికి భవిష్యత్తులో నిర్వహించవలసిన పాత్రకు అనుగుణంగా విద్యార్థులు తమ వ్యక్తిత్వ నిర్మాణం జరుపుకోవాలని హితవు పలికారు. ఓఎన్జిసి అస్సాం నుండి గుజరాత్ వరకు, దక్షిణ భారతదేశంలోనూ తన కార్యకలాపాలను విస్తరించిందని చెప్పారు. ఓఎన్జిసి సిఎస్ఆర్ కింద సామాజిక బాధ్యత కోసం పెద్ద మొత్తంలో నిధులను ఖర్చు చేస్తుందని వివరించారు. ఓఎన్ జిసి డిజిఎం శామ్ నాథ్ మాట్లాడుతూ విద్యార్థు లందరూ దృఢమైన భారతీయ పౌరులుగా ఎదగాలని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశ సేవకు అంకితం అవ్వాలని అన్నారు. విద్యార్థులకు రిజర్వేషన్ పాలసీ, ప్రభుత్వ పథకాలు, ఎడ్యుకేషన్ పాలసీ తదితర అంశాలపై వివరించారు. 300 మంది విద్యార్థులకు పుస్తకాల కిట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.పురం, ఐటిడిఎ డివైఈవో జి. రామ్మోహన్రావు, ఎవింఓ శిరమయ్య, ఎటిడబ్ల్యూఒ శ్రీవిద్య, షేడ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సుధీర్ కుమార్, రిసోర్స్ పర్సన్స్ బి. అనిల్ కుమార్, కె.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జి.వీరశేష, తదితరులు పాల్గొన్నారు.

## మిర్చిని కొనడానికి సంసిద్ధమవుతున్న ప్రభుత్వ నిర్ణయానికి మండల రైతులు హర్షం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఆంధ్రప్రదేశ్లో మిర్చి రైతుల దుస్థితిపై రాష్ట్ర ఎన్డిఏ కూటమి ప్రభుత్వం స్పందించి, మిర్చిని కొనుగోలు చేయటానికి సంసిద్ధమవుతున్న ప్రభుత్వ నిర్ణయానికి మండల రైతులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల రైతులు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏపీలో మిర్చి రైతుల దుస్థితిపై కేంద్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారని, కేంద్రం వెంటనే మిర్చిని కొనుగోలు చేయాలంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్కు, మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద వెంటనే మిర్చిని కొనుగోలు చేయాలని కోరారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మార్కెట్ ఇంటర్వేన్షన్ పథకం కింద మొత్తం వ్యయంను కేంద్రమే భరించాలని ఈ సందర్భంగా సీఎం కోరారు అని తెలిపారు. ప్రత్యేక వెరైటీ మిర్చి క్వింటాల్ 20 వేల రూపాయలు ఉండగా నేడు ఆధర 13 వేలకు పడిపోయిందని, సాధారణ రకం మిర్చి క్వింటాల్కు 11 వేల రూపాయలకు పడిపోయిం దని వివరించారు. పలు దేశాలకు ఎగుమతి తగ్గడం వలన ఈ పరిస్థితి నెలకొందని వెల్లడించారు. రైతులు ధరలు పడిపోవడం వలన తీవ్ర ఆర్థిక నష్టాలకు గురవుతున్నారన్నారు. వెంటనే కేంద్ర మార్కెట్ ఇంటర్వేన్షన్ పథకం కింద కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో కోరారు అని అన్నారు. ఈవిధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకొని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుందటం చాలా సంతోషంగా ఉందని మండల రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పడిపోయిన మిర్చి ధరలను చూసిన రైతులు దిగాలు చెందుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించటం రైతుల పక్షపాతి ప్రభుత్వానికి నిదర్శనమని, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతుందని తమాధిమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా నరసింహారావు, ఆచంట శ్రీనివాసరావు, ముత్యాల రమేష్, బొర్రా నరేష్, ముత్యాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరంగి వైల్డ్ లైఫ్ అభయారణ్యంలో ఎక్కువ సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీకిసంబంధిత అధికారులు సూచనలు సలహాలు ఇవ్వాలి....

### కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కోరంగి వైల్డ్ లైఫ్ అభయారణ్యం ఎకో-సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీకి సంబంధిత అధికారులు తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా అటవీశాఖ అధికారి డి. రవీంద్రనాథ్ రెడ్డితో కలిసి కోరంగి వైల్డ్ లైఫ్ అభయారణ్యం జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీపై అటవీ, రెవెన్యూ, మత్స్య, భూగర్భ జలాలు, పశుసంవర్ధక, ఉద్యాన, మున్సిపల్ కార్పొరేషన్, సర్వే ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్వో రవీంద్రనాథ్ రెడ్డి కోరంగి వైల్డ్ లైఫ్ అభయారణ్యం జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీ ఆవశ్యకతను సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అభయారణ్యం బయట ఉన్న సరిహద్దు నుంచి వివిధ ప్రదేశాల్లో 26 కిలోమీటర్ల దూరం వరకు ఎకో- సెన్సిటివ్ జోన్ ఉంటుందన్నారు. ఈ జోన్ వల్ల వన్యప్రాణుల స్వేచ్ఛకు, మునుగడకు మరింత భద్రత ఏర్పడుతుందన్నారు. పర్యావరణ సమతుల్యత నెలకొని పచ్చదనం పెపొందడంతో పాటు సేంద్రియ వ్యవసాయానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ జోన్ పరిధిలో వర్షపు నీటిని వివిధ పద్ధతుల్లో నిలువ చేసుకుని జంతువులకు నీటి సమస్య లేకుండా చేయవచ్చునని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో తిరువనంతపురం సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్, డెవలప్మెంట్ వారు ఎకో-సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నారని దీనికి సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తమ సూచనలు, సలహాలు అందించి ఎకో-సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు.

సమావేశంలో తిరువనంతపురం సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్, డెవలప్మెంట్ ప్రోగ్రాం డైరెక్టర్ డా.టీవీ.వినోద్, హైదరాబాద్ సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ రీజినల్ డైరెక్టర్ డా.కె. జయచంద్రబీ పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ అధికారి కె కరుణాకర్ బాబు, గ్రౌండ్ వాటర్ డీడీ పి. రాధాకృష్ణ, కాకినాడ అటవీ అధికారి శ్రీదిప్తి, కోరంగి వైల్డ్ లైఫ్ అటవీ అధికారి ఎస్ఎస్ఆర్వీ. వరప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కరపత్రాలను పంచుతున్న శ్రేణులు

ప్రజాభూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు వరపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో స్థానిక ఎన్డీఏ శ్రేణులు ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నియోజవర్గ మెట్ల రమణబాబు పరిశీలకులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి పరిశీలకులు మెట్ల రమణబాబు స్థానిక ఎన్డీఏ శ్రేణులు ఆధ్వర్యంలో గ్రామంలో కరపత్రాలు పంచుతూ, స్థానిక ఎన్డీఏ శ్రేణులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కలసి ఓట్లను అభ్యర్థించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను, మరియు గ్రామంలో ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ ఇంటికి వెళ్లి ఎన్డీఏ కూటమి తరపున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా పరిశీలకులు మెట్ల రమణబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడ్డారని , ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మెగా డీఎస్సీ నోటిఫికేషన్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు సమయానికి జీతాలు, వారు వృత్తికి తగిన గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరూ అభివృద్ధికి ఓటేయాలని ఎన్డీఏ కోటమి తరపున పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నియోజవర్గ బిజెపి కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు,మాజీ ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, మాజీ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు , మదినే దొరబాబు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డైరెక్టర్ వెలుగుల కొండలరావు, మాజీ సర్పంచ్ మూరా వరప్రసాద్, మాజీ ఎంపిటిసి చిలకమర్తి వీరభద్రం.రావూరి తాతాజీ, పోలిశెట్టి శ్రీను, మదినే స్వామి, శెట్టిబత్తుల నాని, మోర్తా లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి.వై బాబి. రాష్ట్ర ఉపాధ్యక్షులు. సిహెచ్.గీత

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లా కలెక్టరేట్ అఖిలభారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కాకినాడ కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కలిసి ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి. వై బాబి. రాష్ట్ర ఉపాధ్యక్షులు.సిహెచ్ గీత. మెగా డీఎస్సీ ని వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలనిముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీ పై చేసి ఎనిమిది నెలలు కావస్తున్న ఆ మాటే మరిచారని చేసిన ఆ తొలి సంతకం ఏమైందని అన్నారునోటిఫికేషన్ లేక లక్షలాదిమంది నిరుద్యోగులు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుని నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని కొంతమంది నిరుత్సాహంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అండగా కలెక్టర్లకు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు అందజేశామని అన్నారు మీరు వెంటనే చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. అలాగే అనంతపురం కర్నూలు కడప నెల్లూరు ప్రకాశం అల్లూరి సీతారామరాజు మరియు అనకాపల్లి జిల్లాలలో పోస్టుల ఎంపికపై అన్యాయం జరిగిందని తక్కువ పోస్టులు మంజూరు చేశారని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని జిల్లాల మాదిరే అవసరాలు రిచ్చ పోస్టులు పెంచాలని వినతి పత్రంలో తెలియజేశారు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా స్పందిస్తూ వెంటనే ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు. వి లోవ. జిల్లా సహాయ కార్యదర్శి ఎం వీరబాబు. మైఖేల్. లు. పాల్గొన్నారు.



## తునిలో బరి తెగించిన దొంగలు: సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలు.

ప్రజాభూమి తుని



అర్ధరాత్రి తుని పట్టణంలో దొంగలు చెలరేగి పోయారుతుని పట్టణంలోని జిఎన్టి రోడ్ లోని పలు దుకాణాల్లో వరుస దొంగతనాలు కలకలం రేపాయి. ఫైర్ ఆఫీస్ నుంచి రైల్వే అండర్ పాస్ వరకు ఉన్న పలు దుకాణాల్లో దుండగులు దొంగతనాలు పాల్పడ్డారు. షాప్ లో నగదును తొంగిలించారు. షట్టర్ తొలగించి దొంగతనానికి పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలిస్తున్నారు. దుకాణదారులు సీసీ కెమెరాలు పలు దృశ్యాలు రికార్డ్ అయ్యాయి

## యర్రవరం శివార్లలో పేకాట ఆడుతున్న నాల్గురు వ్యక్తులు అరెస్ట్
### 32 వేల 750నగదు స్వాధీనం: ఏలేశ్వరం ఎస్.ఐ రామలింగేశ్వరరావు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ఎస్ పి జి. బిందు మాధవ్ వారి ఉత్తర్వుల ప్రకారం కోడి పందాలు, పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలు ను ఆరికట్టుట లో భాగంగా, డి శ్రీహరిరాజు, ఎస్ డి పి ఓ పెద్దాపురం వారి పర్యవేక్షణ లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, నిఘా పెట్టగా ప్రత్తిపాడు సి.ఐ కి రాబడిన సమాచారం మేరకు, ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు సిబ్బంది తో కలిసి ఏలేశ్వరం మండలం, యర్రవరం గ్రామ శివారులో బుధవారం పేకాట ఆడుతున్న 4 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 32,750 రూపాయిల నగదును సీజ్ చేసి, కేసు నమోదు చేసి నట్లు పోలీస్ తెలిపారు.. ప్రజలు ఎక్కడ అయిన కోడిపందాలు, పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యక్రమంలు జరుగుతున్నట్లయితే వెంటనే సదరు సమాచారం 112 కి ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరని ఏలేశ్వరం ఎస్ ఐ రామలిగేశ్వరావు విజ్ఞప్తి చేసారు.

## కాకినాడలో ఘనంగా చత్రపతి శివాజీ 395వ జయంతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మహా వీరుడైన ఛత్రపతి శివాజీ గారి 395వ జయంతి పురస్కరించుకుని కాకినాడ ఇంద్రపాలెంలో వున్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి కాకినాడ జిల్లా బీజేపీ మరియూ మరాటీలు అధ్వర్యంలో పూలమాల సమర్పించారు. తదుపరి కాకినాడలో వున్న మరటీలకు ధన్యవధములు తెలియజేస్తూ ఛత్రపతి శివాజీ చేసిన నిర్ణయాలు వివరిస్తూ వారు అనాదిగా గోరక్షణ గురించి తీసుకున్న నిర్ణయాలు,మహిళా మణులకు ఇచ్చిన విలువలు అలాగే సతీ సహగమనాన్నినిరోదిస్తు చేసిన విధానాన్ని వివరించారు. అయన ఛత్రపతి శివాజీ కి ప్రధమ గురువు అయిన జిజా భాయ్ దగ్గర నేర్చుకున్న సంస్కారం,దేశ భక్తి మొదలైన విషయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడలో వున్న మరాటి సంఘం పెద్దలు యువకులు మరియూ బిజెపి ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చిలో కాకినాడ ప్రెస్ క్లబ్ ఎన్నికలు
### - ఫిబ్రవరి 28 వరకూ సభ్యత్వ నమోదు చేసుకోండి.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

జర్నలిస్టు మిత్రులకు గత ఐదేళ్ళుగా విశిష్ట సేవలందిస్తుంది కాకినాడ ప్రెస్ క్లబ్. ఈ క్లబ్ కు అధికారికంగా మార్చిలో మహజన సభ నిర్వహించి, ఎన్నికలు నిర్వహించేందుకు క్లబ్ పెద్దలు సన్నాహాలు చేస్తున్నారు. నూతన సభ్యత్వ నమోదు, ప్రస్తుత సభ్యుల సభ్యత్వ రెన్యువల్ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుం ది. ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఏకాభిప్రాయంతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి నెలాఖరు వరకూ కొనసాగుతుంది. రూ.100లు సభ్యత్వ రుసుం చెల్లించి సుమారుగా చాలా మందికి పైగా జర్న లిస్టులు సభ్యత్వం పొందిన విషయం తెలిసిందే. క్లబ్ పూర్వ సభ్యులు రెన్యువల్ చేయించు కోవడం, ఆ పై నూతన సభ్యత్వాలు తీసుకునేందుకు జర్నలిస్టు మిత్రులు ముందుకు వస్తుండటాన్ని ఆహ్వానిస్తున్నాము. సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలియజేస్తున్నాము.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలు

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చల్లా సత్యనారాయణ (35) మృతి చెందారు. ఎస్ దుర్గారావు తీవ్ర గాయాలతో 108 లో రాజమహేంద్రవరం తరలించారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గండేపల్లి మల్లేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు జగ్గంపేట వైపుకు వెళుచుండగా వెనుక నుండి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి దుర్గారావు కి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతి చెందిన సత్యనారాయణకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. కేసు కేసు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం తరలించారు.

## జెఎన్టియుకె విసిగా ప్రసాద్ నియామకం

కాకినాడ



జెఎన్టియుకెఉపకులపతిగా ప్రొఫెసర్ సిఎస్ఆర్కె.ప్రసాద్ నియమితు లయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ నిట్ సివిల్ ఇంజినీరింగ్, ట్రాన్స్పోర్ట్ ఇంజినీరింగ్లో ప్రొఫెసర్గా ప్రసాద్ విధులను నిర్వహిస్తున్నారు. ఆయనను జెఎన్టియుకె విసిగా నియమితులు అయ్యారు. ఇప్పటివరకు జెఎన్టియుకెకు ఇన్ఛార్జ్ విసిగా మురళీకృష్ణ విధులు నిర్వహిస్తున్నారు.

## యనమల కృష్ణుడిపై టీడీపీ నేతలు ఫైర్: దాడి శెట్టి వకల్తాపై మండిపాటు

ప్రజా భూమి తుని




చోటా..చోటా నాయకులని పదేపదే విమర్శలు గుప్పిస్తున్న యనమల కృష్ణుడిపై టీడీపీ సీనియర్ నేత సుర్ల లోవరాజు కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. తాము ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రజా తీర్పుతో పదవుల్లోకి వచ్చామని నీ పార్టీ ఇండస్ట్రీలో ఏనాడైనా పోటీ చేసారని ప్రశ్నించారు.దీని బట్టి చోటా నాయకులెవరో తెలుస్తుందని కృష్ణుడిని లోవరాజు ఎద్దేవా చేసారు.రాజకీయ ఉనికి కోసం రంకెలేస్తున్న కృష్ణుడు మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను ఇప్పటి మీ బాస్ అరచచకాలు సృష్టిస్తే ఏమి చేసావని ప్రశ్నించిన లోవరాజు అన్నా కేంటిన్ను ధ్వంసం చేసి నీపై కేసులు పెట్టించిన దాడిశెట్టి రాజాతో అంటకాగడమేనీ రాజకీయ చతురతా అని ప్రశ్నించారు .ప్రజాస్వామ్య మేధావి యనమల రామకృష్ణుడిని విమర్శించే స్థాయి నీకెక్కడిదని ప్రశ్నించిన లోవరాజు, అసెంబ్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవరించినందునే యనమలనుటీడీపీనీ ప్రజలు మళ్ళీ గెలిపించాలన్నారు. మున్సిపాలిటీలోమీ బలమెంత... మెజార్టీ ఉంటే మీ సభ్యులను ఎందుకు పంపించ లేదని జనం అడిగే ప్రశ్నలకు బదులిస్తే బాగుండేదని కృష్ణుడిని రఫాడించారూ సుర్ల లోవ రాజు.చావు దెబ్బలు.. చిత్రహింసలు,అక్రమ కేసులూ...ఇలా ఎన్నెన్నో అవమానాలు భరించిన తెలుగు దేశం కార్యకర్తలను అడుగడుగునా తొక్కేసిన యనమల కృష్ణుడు ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వకల్తా పుచ్చుకోవడం సిగ్గుమాలిన రాజకీయాలకు ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్, తుని టౌన్ టీడీపీ కార్యదర్శి మల్ల గణేష్ పేర్కొన్నారు.నీ కోసం,నీ రాజకీయ ఎదుగుదల కోసం శ్రమించిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను ఎక్కడికక్కడే అణచవేచి వారి రాజకీయ ఎదుగుదల లేకుండా చేసిన యనమల కృష్ణుడు చరిత్రను మరిచి పోయి మాట్లాడడం విడ్డూరంగా ఉందని గణేష్ చురకలు అంటించారు.జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పిన నీ వెనుక ఉన్న మహాశక్తిపై అభాండాలు, అవాకులు చవాకులు పేలితే సహించేదీ లేదని హెచ్చరించిన గణేష్, నీకు రెండు పర్యాయాలు పెద్దాయన అవకాశాలు ఇస్తే నీ తప్పిదాలు వల్ల ప్రజలు తిరస్కరించారని,నీ నాయకత్వం వల్ల పార్టీ ఉనికే ప్రశ్నార్ధకంగా మారిందన్నారు అందుచేతనే యనమల రాజకీయ వారసురాలు గా యనమల దివ్య వస్తే ప్రజలు అఖండ మెజార్టీ అందించారని గణేష్ అన్నారు.దీని బట్టి లోపం ఎక్కడ ఉందో తెలుసుకుంటే బాగుంటుందని సలహా ఇచ్చారు.ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు మొసలి కన్నీళ్లు పెడుతున్న యనమల కృష్ణుడు మున్సిపల్ ఎన్నికల సమయంలో ఎందుకు చేతులు ముడ్చుకున్నారని తుని మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చిటికెల శ్రీనివాసరావు ప్రశ్నించారు.కౌన్సిలర్లను దాచిపెట్టి వాళ్ళను సభకు పంపించకుండా జగన్నాటకాలాడుతూ అధికార పార్టీపై బురద చల్లడం చూస్తున్న మీ వైఖరి నీచాతినీచంగా ఉందన్నారు.ప్రజాస్వామ్యయుతంగా కౌన్సిలర్లను ఆత్మ ప్రబోధానుసారంగా ఓటు వేసే అవకాశాలను కప్పేసి దాడిశెట్టి పల్లకి మోయడం ద్వారా నీచ రాజకీయాలు పరాకాష్టకు చేరుకున్నట్టు కనబడుతుంది న్నారు

## కాకినాడ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఈ నెల 27 న జరగబోయే ఎన్నికల కేంద్రాలు ఇవే

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ నగరంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ఫిబ్రవరి 27 వ తేదిన నిర్వహించె కేంద్రాల వివరాలు 103హౌసింగ్ కార్యాలయం, ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్ 104ఆర్.డబ్ల్యు.ఎస్. కార్యాలయం, ఎన్.ఎఫ్.సి.ఎల్ రోడ్ 105మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్, శ్రీనగర్106 మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్, శ్రీనగర్ 107ఆనందభారతి హైస్కూల్, సినిమా రోడ్ 108సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, సాంబమూర్తి నగర్.108 ఏ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, సాంబమూర్తి నగర్ 109 మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్, చర్చి స్క్వేర్, జగన్నాధపురం 110ఆంధ్రా పాలిటెక్నిక్, జగన్నాధపురం 111జిఎంసి బాలయోగి మున్సిపల్ హైస్కూల్, అన్నమ్మట్యాంక్, జగన్నాధ పురం 112 శ్రీలక్ష్మి నారాయణ మున్సిపల్ ప్రైమరీ స్కూల్, కరెంట్ ఆఫీస్ వద్ద, జె. రామారావు పేట, జగన్నాధపురం 113కోకనాడ అన్నదాన సమాజం, సినిమా రోడ్ 114 ఆనంద భారతి హైస్కూల్, సినిమా రోడ్115పిఆర్ జూని యర్ కాలేజి, ఎస్.ఆర్.ఎం.టి. బ్లాక్, బాలాజీ చెరువు సెంటర్.116 ఆర్ అండ్ బి ఆఫీస్, కలెక్టర్ కార్యాలయం ప్రక్కన117జిల్లా పరిషత్ కార్యాలయం118పిఆర్ గర్ల్స్ హైస్కూల్, బాలాజీ చెరువుసెంటర్.119 పిఆర్ గర్ల్స్ హైస్కూల్, బాలాజీ చెరువు సెంటర్ 123

మున్సిపల్ హైస్కూల్, గాంధీనగర్.121లక్ష్మీ మాలకొండయ్య మున్సిపల్ ప్రైమరీ స్కూల్, ప్రతాప్ నగర్.122 మున్సిపల్ హైస్కూల్, శ్రీరామనగర్, కొండయ్య పాలెం.123గర్ల్స్ పాలిటెక్నిక్124 గర్ల్స్ పాలిటెక్నిక్ 125మున్సిపల్ లో ప్రైమరీ స్కూల్, గైగోలుపాడు, బోటుక్లబ్ ఎదురువీధిలో నిర్వహించడం జరుగుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## కాకినాడ కలెక్టరేట్ లోని విధాన గౌతమి మీటింగ్ హాల్లో జిపిఎఫ్ అదాలత్

**జిల్లాలో పెండింగ్లో ఉన్న పెన్షన్ కేసులు జిపిఎఫ్ కేసులు సమీక్షించడానికి లేదా పరిష్కరించడానికి కాకినాడ జిల్లా ట్రెజరీ అండ్ అకౌంట్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాసులు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

పి ఏ జి (ఏ అండ్ ఈ ), ఏ పి విజయవాడ వారు ఫిబ్రవరి 21తేది న కాకినాడ జిల్లాలో పెండింగ్లో ఉన్న పెన్షన్ కేసులు/జీపీఫ్ కేసులను సమీక్షించడానికి మరియు పరిష్కరించడానికి , డి డి ఓ లకు సమర్ధవంతంగా సేవలను అందించడానికి , జీపీఫ్ సమయానికి అందించడానికి "పెన్షన్ మరియు జీపీఫ్ అదాలత్" కలెక్టరేట్ ఆవరణ లో గల విధాన గౌతమి సమావేశ మందిరం బదులుగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంకు మార్చడం జరిగిందని కాకినాడ జిల్లా ట్రెజరీ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎన్. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లాలోని జిల్లా అధికారులు/డ్రాయింగ్ అండ్ పంపిణీ అధికారులం దరూ 21తేది న కాకినాడ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల "విధాన గౌతమి మీటింగ్ హాల్" కి బదులుగా జిల్లా పరిషత్ సమావేశ మందిరము లో ఫిబ్రవరి 21.తేది ఉదయం 10గంటల నుండి నిర్వహించే "పెన్షన్ మరియు జీపీఫ్ అదాలత్తో పాటు పెండింగ్లో ఉన్న పెన్షన్ కేసులు / జీపీఫ్ సమస్యలు వివరాలతో హాజరు కావాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎన్. శ్రీనివాసులు ఆ ప్రకటనలో కోరారు.

## ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల దృశ్య పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్లు లోపు ఏ వ్యక్తులు ఉండరాదు

### జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి షణ్ముహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



తూర్పు -పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27వ తేదీన జరుగుతున్న దృష్ట్యా కాకినాడ జిల్లాలోని పోలింగ్ కేంద్రాల కు 100 మీటర్ల పరిధిలో సెక్షన్ 163(2) బిఎన్ఎస్ఎస్ ప్రకారం ఐదుగురు వ్యక్తులు కంటే ఎక్కువ గుమి గుడా కూడదని, సభలు, సమావేశాలు పెట్టకూడదని, ఆయుధాలు, కర్రలు,రాళ్లు, అగ్ని ప్రమాదాలు సంభవించే వస్తువులు, ఇతర ఆయుధాలు పట్టుకుని తిరగడాన్ని నిషేధించడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వులు 25తేది మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 28 తేది సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయన్నారు. ప్రజలు ఎవరు సమావేశాలు నిర్వహించడం, గుంపులు గుంపులుగా తిరగడం, ర్యాలీలు నిర్వహించడం, ఊరేగింపులు చేయడం, ఆయుధాలతో సంచరించడం చేయకూడదని ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రచార కార్యక్రమాలు, పబ్లిక్ మీటింగులు, అన్ని రకాల ప్రచార కార్యక్రమాలు ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 28.తేది న సాయంత్రం 6. గంటల వరకు నిషేధించడం జరిగిందని ఆయన ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు.

## భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి సామర్లకోట / పిఠాపురం

ఈ నెల 26న జరిగే మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సామర్లకోట శ్రీ చాళుక్య కుమారరామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానాలకు దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సామర్లకోటలోని చాళుక్య కుమార భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, పిఠాపురం పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వర స్వామి దేవస్థానాలను సందర్శించారు. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా స్నాన ఘట్టం, దర్శన మార్గాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, భోజన ఏర్పాట్లు, బందోబస్తు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు ఏర్పాటు, సాధారణ ప్రజలు, విఐపిల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, బారికేడ్ల ఏర్పాటు, భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు వంటి ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయ, ధర్మదాయ శాఖ, రెవిన్యూ పోలీస్, రోడ్డు మరియు భవనాలు, ఇరిగేషన్ పురపాలక, మత్స్య, వైద్య ఆరోగ్యం, తదితర శాఖల అధికారులతో కలిసి ఆలయ ప్రదేశాలను పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామర్లకోట, పిఠాపురంలో ఉన్న ప్రసిద్ధి క్షేత్రాలైన భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, కుక్కుటేశ్వర స్వామి దేవస్థానాలకు మహాశివరాత్రి సందర్భంగా వచ్చే ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సామర్లకోట కుమార భీమేశ్వర స్వామి వారి దేవస్థానానికి సంబంధించి ఈ నెల 24 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు జరగనున్నాయని ఆయన తెలిపారు. దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. గత కొద్దిరోజులుగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సంఘటనల దృష్ట్యా అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. దేవాలయాల దగ్గరున్న స్నానాల ఘట్టాలు, ఇతర ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో భక్తులకు అవసరమైన తాగునీరు, చలువ పందిర్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీ కారణంగా ఎటువంటి తొక్కిసలాట జరగకుండా అవసరమైన క్యూలైన్లు, బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఆలయాల్లో



ఎటువంటి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏపీఈపీడీసీఎల్ అధికారులు ముందుగానే ఆలయాలను పరిశీలించి అధిక విద్యుత్ లోడ్ పడకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆలయాల వద్ద అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజిన్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. మున్సిపాలిటీ అధికారులు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణతో పాటు పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు పోలిసు అధికారులు చేపట్టాలన్నారు. ప్రధానంగా జిల్లాలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం లేదన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు, వీఐపీలు ఇతర ప్రజానీకం.. అధికారులకు సహకరించి ఆలయ నియమ నిబంధనలు తు.చా తప్పకుండా పాటించి, సమన్వయంతో వ్యవహరించాలని ఆయన తెలిపారు. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ డీఎల్వీ.రమేష్ బాబు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, మత్స్య శాఖ అధికారి కె.కరుణాకర్ బాబు, రోడ్డు భవనాలు శాఖ ఈఈ టీ.రమేష్ కుమార్, సామర్లకోట భీమేశ్వర స్వామి దేవస్థానం ఈవో నీలకంఠం, పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం ఈవో జగన్మోహన్ శ్రీనివాస రావు, సామర్లకోట పిఠాపురం మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోలిస్ శాఖ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## గురుకుల పాట శాల లో ప్రవేశానికి ప్రభుత్వ ప్రకటన విడుదల

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మహాత్మ జ్యోతిరావ్ పూలే ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల సంక్షేమ గురుకుల పాటశాల లో అయిదవ తరగతి (ఆంగ్ల మాధ్యమం)లో 2025-2026 విద్యా సంవత్సరానికి ప్రవేశా లుకు గాను ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది .విద్యార్థులు వారి ధరఖాస్తులను ఆన్‌లైన్ లో పంపాలి. ఈ నెల 15 నుండి వచ్చేనెల 15 తేదీ వరకు అప్లికేషన్స్ ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకో వచ్చున్నారు. జిల్లాలో గల రెండు మహాత్మ జ్యోతిరావ్ పూలే బిసి గురు కుల పాటశాలలో అమలాపురం (ఫిషర్ మేన్) బాలుర 80 సీట్లు రామచంద్రాపురం (బాలికలు) 40 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నాయ న్నారు. అదే విధంగా 6 7 8 9 వ తరగతులలో ఖాలీ సీట్లకు గాను ధరఖాస్తులను అర్హులైన విద్యార్థుల నుండి ఆహ్వానిస్తున్నట్టు మహాత్మ జ్యోతి రావు పూలేగ పాటశాల ప్రిన్సిపాల్ బిసి సంక్షేమ గురుకుల పాటశాలల జిల్లా కన్వీనర్ డా. వైటి యస్ రాజు తెలిపారు. మరిన్ని వివరాలు కొరకు పాటశాల ల పని దినాల లో ఉదయం 10 గంటలు నుండి సాయంత్రం నాలుగున్నర గంటలవరకు సంబందిత అధికారు లను సంప్రదించి వివరాలు తెలుసికోవచ్చున్నారు.

## వి ఎస్ ఎం లో సైన్స్ ఫ్యూజన్ 2కె 25

**- రెండు రోజులపాటు జరగనున్న కార్యక్రమం ఫోస్టర్ విడుదల**

**- పరిసర ప్రాంతాల పాఠశాల విద్యార్థులు వీక్షించేందుకు అవకాశం**

ప్రజాభూమి,రామచంద్రపురం



వి ఎస్ ఎం డిగ్రీ అటానమస్ కళాశాలలో ఈనెల 28 నుండి మార్చి 1వ తారీకు వరకు రెండు రోజులు పాటు సైన్స్ ఫ్యూజన్ 2కె 25 నిర్వహిస్తున్నట్లు కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ నీ ఆయన బుధవారం విడుదల చేసారు. కళాశాలలోని సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులందరూ వివిధ అంశాలపై ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శిస్తారని ఈ సందర్భంగా తెలిపారు .28వ తేదీన వి ఎస్ ఎం కళాశాల పరిసర ప్రాంతాల్లోని గ్రామ స్థాయి లోని పాఠశాలల విద్యార్థులందరికీ వీక్షించేందుకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఎన్ అలీ అన్సారీ వివరించారు. అలాగే ప్రదర్శనకు వచ్చే విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం ఎస్ ఎన్ మూర్తి,ప్రిన్సిపాల్ అందరి తో బాటు కంప్యూటర్ సైన్స్ హెచ్ ఓ డి లు ఫణి కుమార్, చంద్రావతి, కామర్స్ హెచ్ ఓ డి కె వి వి ఎస్ చౌదరి, మేనేజ్మెంట్ హెచ్ ఓ డి కె వి వి ఎస్ ఎస్ ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలు ప్రారంభం.

ప్రజాభూమి, అమలాపురం

చెయ్యేరు సిహెచ్ గున్నేపల్లి గ్రామంలోని సత్తెమ్మ తల్లి అమ్మ వారి జాతర మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. జాతర మహోత్సవాలు సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వాగత ద్వారాలు , దేవతామూర్తుల విగ్రహాలు ఏర్పాటు చేసి రంగురంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈనెల 23వ తేదీ ఆదివారం వరకు జాతర మహోత్సవాలు జరగనున్నాయి. రోజుకో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమలాపురం పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## విజయవంతంగా ముగిసిన మంత్రి సుభాష్ వీరాభిమాని పాదయాత్ర

## మంత్రి సుభాష్ తో శ్రీవారిని దర్శించుకున్న అభిమాని మణికంఠ.





ప్రజాభూమి,రామచంద్రాపురం.

గత 17 రోజుల క్రితం మంత్రి సుభాష్ వీరాభిమాని మణికంఠ తిరుమలకు తలపెట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది . దీంతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో తిరుమలలో ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కే.గంగవరం మండలం సుందరపల్లి గ్రామం నుంచి తిరుమల తిరుపతి మధ్య సుమారు 700 కిలోమీటర్ల దూరం కాలి నడకన 17 రోజులు యాత్ర ఎట్టకేలకు ఆ వీరాభిమాని తిరుమల శ్రీవారు, ఆపదమొక్కులవారి సన్నిధిలో తన అభిమాన నాయకుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో తిరుమలేశుని సన్నిధిలో మొక్కు చెల్లించుకుని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఏంటా విషయం అనుకుంటున్నారా?పూర్తి వివరాల్లోకి వెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామంకు చెందిన రంకిరెడ్డి మణికంఠ గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజవర్గం నుంచి తన అభిమాన రాజకీయ నాయకుడు వాసంశెట్టి సుభాష్ అత్యధిక మెజార్టీతో గెలవాలని తిరుమలేశుని మొక్కుకున్నాడు. న్యాయమైన కోరిక కోరుకున్న తన భక్తుని మొర ఆలకించిన తిరుమల వెంకటేశ్వర స్వామి తన భక్తుని కోరిక మన్నించి, కరుణించి తథాస్తు అన్నారు. ఇంకేముంది రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ద్వారా సుమారు 28 వేల ఓట్ల మెజారిటీతో వాసంశెట్టి సుభాష్ గెలుపొంది రికార్డు సృష్టించారు. తన మొక్కు కోర్కెను తీర్చిన స్వామివారి ముక్కు చెల్లించేందుకు ఫిబ్రవరి 3న మంత్రి సుభాష్ సమక్షంలో ఆంజనేయస్వామికి పూజలు చేసి సుందరపల్లి నుంచి తిరుమలకు నడక యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర 17 రోజులపాటు సాగి బుధవారం తిరుమల చేరుకుంది. అనుకోని రీతిగా మంత్రి సుభాష్ తిరుపతి వెళ్లడం, తన వీరాభిమాని రంకిరెడ్డి మణికంఠ, వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందుకున్నారు. తన నడక యాత్ర ప్రారంభించిన మంత్రి సుభాష్ సమక్షంలోనే మొక్కు చెల్లించుకోవడంతో మణికంఠ ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మణికంఠ పాదయాత్ర పై రాష్ట్రంలో విస్తృతమైన చర్చకు దారి తీసింది. ఇలాంటి వీరాభి మానులు కూడా ఉంటారా? అంటూ అటు రామచంద్రపురం నియోజవర్గంలోనూ,ఇటు రాష్ట్రంలోనూ చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మొక్కు చెల్లించుకున్న రంకిరెడ్డి మణికంఠ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాజకీయాల్లోకి రాకముందు నుంచే మంత్రి సుభాష్ మానవత్వంతో ఎంతోమంది నిరుపేదలకు, నిరుద్యోగులకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఆర్థికంగా ఆదుకున్నారని, అలాంటి మంచి మనసున్న మనిషి అధికారంలో ఉంటే లక్షలాది మందికి సహాయపడతారని దేవునికి మొక్కుకున్నట్టు తెలిపారు. నా కోరిక ప్రకారం మంత్రి సుభాష్ ఊహించిన దానికంటే కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలతో సంబంధం లేకుండా ఆపన్నులకు సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నారని ఆనంద వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ అభిమానిగా ఉండడం తన అదృష్టమని మణికంఠ పేర్కొన్నారు. తనపై ఇంతటి అభిమానం చూపించిన మణికంఠను మంత్రి సుభాష్ ఈసంధర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు వినియోగాన్ని నియంత్రించండి: మున్సిపల్ కమిషనర్ నాయుడు.

ప్రజాభూమి,రామచంద్రపురం .




రామచంద్రపురం పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు వినియోగాన్ని నియంత్రించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ నాయుడు పట్టణంలో గల రెస్టారెంట్ ,టీ స్టాల్ యజమానులకు సూచించారు. ఈ మేరకు బుధవారంరామచంద్రపురం పరపాలక సంఘం మున్సిపల్ కార్యాలయంలో గల కమిషనర్ ఛాంబర్ నందు పట్టణ పరిధిలో గల హొటల్స్ , రెస్టారెంట్లు టీ స్టాల్స్, యజమానులకు కమిషనర్ ఛాంబర్ నందు సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ నాయుడు మాటా ్లడుతూ పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణ మన అందరి బాధ్యతగా తీసుకుని వాడకాన్ని నియంత్రించాలని అన్నారు.ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా హొటల్ రెస్టారెంట్ షాపుల యజమానులు 120 మైక్రాన్స్ కన్నా తక్కువ మైక్రాని గల క్యారీ బ్యాగ్స్ ను వాడకూడదని అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకూడదని తెలిపారు . టీ స్టాల్ యాజమానులు పేపర్ గ్లాసుల వాడకూడదని గాజు గ్లాసులు పింగాణికప్స్ వాడలని కమిషనర్ సూచించారు రామచంద్రపురం నందు ప్లాస్టిక్కు పూర్తిగా నియంత్రించాలని ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన ఈసందర్భంగా కోరారు.

## యువత రోడ్డుపై జరా భద్రం: రోడ్డు భద్రత సదస్సులో ఏఎస్పీ ఎన్.బి.కె.మురళి కృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






రోడ్డు ప్రమాదం అంటే ప్రమాదానికి గురైన వారు మాత్రమే నష్టపోవడం కాదని, కుటుంబాలు నష్టపోయి రోడ్డున పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, కాబట్టి యువత ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ రోడ్లపై భద్రంగా ప్రయాణం చేయాలని ఏఎస్పీ ఎన్.బి.కె.మురళి కృష్ణ తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో బుధవారం రోడ్డు భద్రత మరియు కౌమారదశలో క్యాన్సర్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, అడిషనల్ ఎస్పీ ఎన్.బి.కె.మురళికృష్ణ, డిఎస్పీ బి.విద్య, చంద్రకళ హాస్పిటల్ చైర్మన్ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ విశ్వనాథ్ పట్నాల, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా.ఎన్.ఉదయభాస్కర్ మరియు ప్రిన్సిపాల్స్ హాజరై నన్నయ విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని, దీనిలో ఎక్కువ మంది యువత నష్టపోతున్నారని అన్నారు. హైస్పీడ్ వాహనాల సంఖ్య పెరగడంతో అతివేగంతో వెళ్ళి ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు మన చుట్టూ చూస్తున్నామని పెర్కొన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు యువత ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని సూచించారు. అలాగే ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటిస్తూ క్యాన్సర్ వంటి మహమ్మారికి దూరంగా ఉండాలని తెలియజేశారు. ఏఎస్పీ ఎన్.బి.కె.మురళి కృష్ణ మాట్లాడుతూ సాధారనంగా చనిపోయేవారి కంటే వివిధ ప్రమాదాల బారిన పడి చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో రోడ్డు ప్రమాదాల బారినపడి 2022 లో 313 మంది, 2023లో 349 మంది, 2024లో 243 మంది చనిపోయారని అన్నారు. యువతి యువకులు అతివేగంతో వెళ్ళి నిండు జీవితాలను మధ్యలో ముగిస్తున్నారని, రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు కొంచెం ముందుగా బయదేరి సజావుగా చేసే అలవాటును కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైన ప్రమాదానికి గురైతే వారిని కాపాడేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రమాదంలో క్షతగాత్రులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రిలో చేరిస్తే వారి ప్రాణం కాపాడినట్లు అవుతుందని, అటువంటి వారికి ప్రభుత్వం నుండి రూ. 5 వేలు నగదు ప్రోత్సాహకం అందిస్తున్నామని తెలిపారు. డీఎస్పీ బి.విద్య మాట్లాడుతూ వివిధ రకాల రోడ్లు వాటి ట్రాఫిక్ నియమాలు, పాటించాల్సిన జాగ్రత్తలు వంటి రోడ్డు ఇంజనీరింగ్ గురించి వివరించారు. అలాగే ఇటీవల కాలంలో అప్ డేట్ చేయబడిన నూతన ట్రాఫిక్ నిబంధనలు, చట్టాలు, వాటిని అధిగమిస్తే తీసుకునే చర్యలను తెలియజేశారు.ఆంకాలజిస్ట్ డాక్టర్ విశ్వనాథ్ పట్నాల మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో అప్పుడే పుట్టని నవజాతి శిశువు నుండి వృద్ధుల వరకు వయస్సుతో సంబంధం లేకుండా పట్టిపీడిస్తున్న మహమ్మారి కాన్సర్ అని అన్నారు. భారతదేశంలో 2022లో 14.6 లక్షల కొత్త కేసులు నిర్ధారణ అయ్యాయని, 8.08 లక్షల మరణాలు క్యాన్సర్ కారణంగా సంభవిస్తున్నాయని తెలిపారు. మన దేశంలో 6.25 లక్షల మంది పిల్లలు దూమపానం చేస్తున్నారని వాపోయరు. మధ్యపానం, ధూమపానానికి దూరంగా ఉంటూ ఆరోగ్య నియమాలు పాటిస్తూ క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అతిథులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డి నేటర్ ఎన్.ఉదయభాస్కర్, ప్రిన్సిపాల్స్ డి.జ్యోతిర్మయి, పి.విజయనిర్మల, పి.వెంకటేశ్వరరావు, లీగల్ ఆఫీసర్ ఎన్. నాగేంద్ర, సీఐ ఎస్.పి.వీరయ్యగౌడ్, ఎస్సై ఐ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ దొంగలను అరెస్ట్ చేసిన గొల్లపాలెం పోలీసులు

ప్రజాభూమి ,కాజులూరు.





ఇటీవల గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న చైన్ స్నాచింగ్ దొంగలను ఎట్టకేలకు గొల్లపాలెం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు కాజులూరు మండలంకోలంక గ్రామంలో ఈ నెల 8 వ తేదీన బుచ్చి వెంకట సుభద్రయమ్మ (72) సంవత్సరాలు వయస్సు గల వృద్ధురాలి మెడలో బంగారు గొలుసుని గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించుకొని పోయినట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపాలెం ఎస్ ఐ ఎం మోహన్ కుమార్ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో కాకినాడ సబ్ డివిజనల్ పోలీసు అధికారి పి .దేవరాజ్ మానిష్ పర్యవేక్షణలో కాకినాడ రూరల్ సి ఐ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కేసులో ఇద్దరు ముద్దాయిలు లను అరెస్టు చేశారు.కె. వీరబాబు, కూనపరెడ్డి నారాయణరావు లను కోలంక గ్రామ శివారు హైస్కూల్ వద్ద అరెస్ట్ చేసి వీరి వద్ద నుండి దొంగిలించబడిన 2 కాసుల బంగారు గొలుసును రికవరీ చేసి ముద్దాయిలను జుడీష్యల్ రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా గొల్లపాలెం ఎస్ ఐ మోహన్ కుమార్ మాట్లాడుతూ అరెస్టు కాకుండా ముద్దాయిల్లో కోలంక గ్రామానికి చెందిన కోనప్రేటర్ నారాయణరావు, రంగంపేట మండలం కోటపాడు గ్రామానికి చెందిన కొడగల వీరబాబులు గుర్తించామన్నారు.నేరాలను అరికట్టుటకు ప్రతి గ్రామము లో సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఆ కెమెరాలు ఉన్న గ్రామాలలో నేరాల సంఖ్య తగ్గిందని ఈ స్పందర్భంగా పేర్కొన్నారు.అలాగే జిల్లాలో దొంగతనాలను, చైన్ స్నాచింగ్ లను అరికట్టే క్రమంలో నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తూ నెంబర్ లేని వాహనాలను, రికార్డులు లేని వాహనాల పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్టు తెలిపారు.ఈ మద్య యువత మద్యానికి, చెడు వ్యాసనాలకు బానిసలై దొంగతనాలకు అలవాటు పడ్డారని కనుక ప్రజలు అప్ర మత్తంగా ఉండాలన్నారు. వ్యాపార సంస్థలు, విద్య సంస్థలు ముఖ్యమైన సంస్థలు మీ యొక్క ఆస్తి దొంగతనమునకు గురి కాకుండా ఉండేందుకు, ఎప్పుడు మీ పర్యవేక్షణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.జనసమూహాలు, నివాస గృహములకు దూరముగా ఉన్న గృహములు , వ్యాపార ఇతర ముఖ్య సంస్థలు కు చెందిన యాజమానులు తప్పనిసరిగా సిసికెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలోపారు. మహిళలు నగలు వేసుకొని శుభకార్యాలకు వెళ్లేటప్పుడు, ఒంటరిగా వెళ్లేటప్పుడు అప్రమత్తంగ ఉండాలని ఎస్ఐ మోహన్ కుమార్ సూచించారు.

## శ్రీ రామ చతుర్ద సప్తాహ మహొత్సవాన్ని విజయవంతం చేయ్యండి...!

ప్రజాభూమి,కాజులూరు.

తణుకువాడ రామాలయం వద్ద ఈ నెల 20వ తేది గురువారం నుంచి జరుగనున్న చతుర్థ సప్తాహ మహొత్సవాన్ని బక్తులు విజయవంతం చేయాలని నిర్వాహక కమిటీ కోరుతున్నారు. ఈ మేరకు బుధవారం నిర్వాహక కమిటీ సభ్యులు. భక్తబృంద పరిశర గ్రామాలలో పర్యటించి సప్తాహ మహొత్సవానికి హజరుకావలసిందిగా భక్తులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామాలయం వద్ద కమిటీ సభ్యులు మాట్లాడుతూ 20వ తేది గురువారం ఉదయం జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమయ్యె భజన కార్యక్రమాలు 26 వ తేది బుధవారం వరకు వారం రోజులు పాటు నిర్విరామంగా కొనసాగుతాయన్నారు. చివరి రోజు జ్యోతిర్లింఘార్చన. అన్నసమారాధనతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. పరిసర గ్రామాలకు చెందిన భజన బృందం సభ్యులు, భక్తులు సప్తాహ కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు.

## కష్టాల్లో ఉన్న పలువురిని పరామర్శించి, ఆర్థిక సాయం చేసిన కంబాల శ్రీనివాసరావు

ప్రజాభూమి, గోకవరం





కష్టాలతో బాధపడుతున్న మండలంలోని పలువురిని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుదవారం పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం చేసారు. గోకవరం గ్రామానికి చెందిన గోపిశెట్టి మణికంఠ గురుస్వామి ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను కంబాల శ్రీనివాసరావు బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన ఉపాధ్యక్షులు, బీజేపీ దళిత నాయకుడు వరసాల ప్రసాద్, పరామర్శించి, మణికంఠ స్వామి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అలాగే ఏఆధారం లేని ఉడుకుల లక్ష్మి, కర్ణం సావిత్రమ్మ, కోడిచుక్కల సూర్యచంద్రమ్మ అనే ముగ్గురి వృద్ధురాలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేసి, ప్రతి నెల పది కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేస్తామని తెలిపారు. అనంతరం రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన అంచురి వీరబాబు అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో వెన్నెముక దెబ్బతిని గత నెల రోజులు నుంచి మంచానికే పరిమితమయ్యాడు. వైద్య ఖర్చులకోసం కుటుంబ సభ్యులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు ఎర్రంపాలెం గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి గాయపడిన వీరబాబు పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. వైద్య ఖర్చు కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అదే గ్రామంలోని స్వామిరెడ్డి అర్జున్ అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను కంబాల శ్రీనివాసరావు పరామర్శించి, కార్యం నిమిత్తం పదివేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే గ్రామంలోని జి. కృష్ణ ఆయన భార్య అప్పల నర్సమ్మ హార్ట్ పేషెంట్, కిడ్నీలకు ఇన్ఫెక్షన్ వచ్చి బాధపడుతుంది. ఆమెను పరామర్శించి, ధైర్యం చెప్పారు.

తమ తరపున వైద్య ఖర్చులకోసం సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, గణేష్, బలిజ బాబురావు, బీజేపీ దళిత యువత పాల్గొన్నారు..

## 23న సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపికలు

ప్రజాభూమి, పులివెందుల

ఈనెల 23న పట్టణంలోని వై యస్ ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ హాకీ గ్రౌండ్ లో హాకీ కడప జిల్లా సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు హాకీ కడప జిల్లా అసోసియేషన్ సెక్రటరీ యమ్.శేఖర్ ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ సెలక్షన్లలో ఎంపికైన జిల్లా సీనియర్ పురుషులజట్టు వచ్చే నెల ఆరవ తేదీ నుండి ఎనిమిదవ తేదీ వరకు హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యం లో గుంటూరు జిల్లా లో జరగబోవు 15 వ రాష్ట్రస్థాయి పురుషుల సీనియర్ హాకీ పోటీల లో పాల్గొంటారన్నారు. జిల్లా జట్టు ఎంపికలలో పాల్గొనబోవు సీనియర్ క్రీడాకారులు 01-01-1991 తర్వాత మరియు 31-12-2005 ముందు జన్మించి ఉండవలెను అని, క్రీడాకారులు తమవెంట ఒరిజి నల్ ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని తెలియజేసారు.

## క్రీడలతో క్రమశిక్షణ పెంపోందించుకోవాలి

### - డైరెక్టర్ కుమారస్వామి గుప్తా- ట్రిపుల్ ఐటీలో స్పోర్ట్స్ వార్షికోత్సవం ప్రారంభం

ప్రజాభూమి, వేంపల్లె



విధ్యార్థులు క్రీడలతో తమ క్రమశిక్షణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. బుధవారం ట్రిపుల్ ఐటీ స్పోర్ట్స్ వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పలు సలహాలు సూచనలు చేశారు. క్రీడలతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని, చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని సూచనలు చేశారు. ప్రతిభతో తమ గుర్తింపు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, డిఎస్ డబ్ల్యూ కోఆర్డినేటర్ వెంకటేష్, ఫిజికల్ డైరెక్టర్లు పివి రమణారెడ్డి, బాలయ్య, షంషాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

### - చిత్రపటానికి ఘన నివాళులు

ప్రజాభూమి, వేంపల్లె



ఛత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. బుధవారం శివాజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 17 ఏళ్ల వయసులో శివాజీ మొదటి సారి యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంత చేసుకున్నారన్నారు. దేశాన్ని ఎందరో రాజులు ఏలినప్పటికీ మంచి లక్షణాలు శివాజీని గొప్ప రాజుగా నిలిపాయన్నారు. మరాఠ సామ్రాజ్యం నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడన్నారు. అధ్భుతమైన పరిపాలన ద్వారా అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందారన్నారు. వీరత్వానికీ ప్రతీకగా కొలుచుకునే వీరుడు ఛత్రపతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణారెడ్డి, సాంబశివారెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, రామాంజులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

ప్రజాభూమి, వేంపల్లె



భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు బాలాజీలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో సంఘం నేతలతో కలిసి ఈనెల 24న కడప కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చారు. అలాగే సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి పార్టీలు బోర్డు పునరుద్ధరణ కోసం హామీ ఇచ్చాయని, 6 నెలలైనప్పటికీ ఆ హామీని అమలు చేయలేదన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తమ బోర్డు నిధులు దారి మళ్లించి నిర్వీర్యం చేసినట్లు మండిపడ్డారు. దీంతో ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ విషయాన్ని గుర్తించాలన్నారు. ధర్నా విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు దస్తగిరి, ఆంజనేయులు, రవి, సిద్దయ్య, వెంకటేష్, అంజీ తదితరులు పాల్గొన్నారు.

## 386 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



బీసీ కార్పొరేషన్ లో రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థులు 386 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. బిసి, ఈ బీసీ అభ్యర్థులు 610 మంది రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేశారు. వీరికి బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, ఆయా బ్యాంకుల మేనేజర్లు సర్టిఫికెట్ల పరిశీలన ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని 11 పంచాయతీలకు సంబంధించి అభ్యర్థులు హాజరయ్యారు. పరిశీలించి జాబితాను తదుపరి ఉన్నతాధికారులకు పంపిస్తామని ఎంపీడీవో రమణారెడ్డి తెలియజేశారు. బుధవారం ఇంటర్వ్యూలు: గురువారం మండలంలోని గానుగపెంట, ఎస్వి రామాపురం, టేకూరుపేట, తిమ్మారెడ్డి పల్లె, చిన్న యరసాల, , కవలకుంట్ల పంచాయతీ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో తెలియజేశారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



మరాఠా వీరుడు భరతజాతి ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు చత్రపతి శివాజీ మహారాజ్ కు ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేకంగా మరాఠీలు, గైక్వాడ్లు, సిద్ధార్థుల కుటుంబాలచే వారి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం తమకెంతో సంతోషాన్నిచ్చిందని బిజెపి పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర రావు అన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పుష్పాల శ్రీనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఉపేంద్ర, శివశక్తి ఇంచార్జ్ పుల్లారెడ్డి, ప్రశాంత్, శివనాగిరెడ్డి, ముత్యాల శ్రీశ్రీ అగ్గారపు, వెంకటేశ్వర ప్రసాద్, వెంకటేష్, శివకుమార్ యాదవ్ మరియు బిజెపి, విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిరుత పులుల కోసం ట్రాప్ కెమెరాలు: రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - తహాశీల్దార్ నూర్ అహమ్మద్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలో రెండు చిరుత పులులు, చిరుత పిల్లలు సంచరిస్తున్నాయని రైతులు తరచూ చెప్తున్న విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో కరెంటుకు తగులుకొని ఒక చిరుత పులి చనిపోయిన విషయం విధితమే, ఇప్పుడు మళ్లీ కొంతమంది రైతులు చిరుత పులిని చూశామని తెలపడంతో పై అధికారుల ఆదేశం మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాలకృష్ణ సిబ్బంది తో కలిసి పులివెందుల మండలం పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామ సమీపంలో రైతు విష్ణువర్ధన్ రెడ్డి తోటలో తహాశీల్దార్ నూర్ అహ్మద్ ఆధ్వర్యం లో కెమెరాలు బిగించారు. ఈ సందర్భంగా తహాశీ ల్దార్ మాట్లాడుతూ లింగాల,కామసముద్రం గ్రామా ల్లో రెండు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశామని పులులు ఎక్కడైనా సంచరించితే ఆ కెమెరాలో రికార్డు అవుతాయని ఆయన తెలిపారు. ఇప్పుడు నల్లపురెడ్డి పల్లె గ్రామ సభ్యపంలో ఈ ట్రాప్ కెమెరాలు బిగించడం జరిగిందన్నారు. పులులు ఒకవేళ ఉంటే అందులో రికార్డు అవుతాయన్నారు. అయినా కూడా రైతుల ప్రవర్తనంగా ఉండాలని పొలాలలోకి వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లొద్దన్నారు. పొలాలకు వెళ్లేటప్పుడు కట్టెను చేతులు పట్టుకొని వెళ్లాలన్నారు. ట్రాప్ కెమెరాలో రికార్డ్ అయిన చిత్రాలనుఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు.

## ప్లాస్టిక్ కవర్ల మాఫియాపై చర్యలు తీసుకోండి - ప్రజాసంఘాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణవ్యాప్తంగా ఉన్న ప్లాస్టిక్ అంగళ్లపై వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. బుధవారం వారు ఈ విషయమై ఇన్చార్జి కమిషనర్ దస్తగిరికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో కోనేటి కాల్వ వీధి, అర్చన థియేటర్ చుట్టుపక్కల ప్లాస్టిక్ కవర్ల హెూల్ సేల్ వ్యాపారస్తులు ఉన్నారని, ఈ కవర్ల వల్ల కాడ్మియం సీసం వంటి ప్రమాదకర రసాయనాలు ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నాయని, జంతువులు ఈ ప్లాస్టిక్ కవర్లను తిని చనిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, హైకోర్టు, సుప్రీంకోర్టు ప్లాస్టిక్ కవర్లను నిషేధించిన అధికారులు పట్టించుకోకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్నాడని, కిందిస్థాయి అధికారులు ప్లాస్టిక్ వ్యాపారులతో కుమ్మక్కు అయినట్లు అనిపిస్తుందని, తక్షణం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (బ్రహ్మయ్య మాదిగ వర్గం) జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ, విద్యార్థి సమితి బయన్న,రాయలసీమ పరిరక్షణ సంఘం అధ్యక్షులు ములపాకు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళా హత్య కేసులో ముద్దాయి అరెస్ట్ బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాభూమి ,వేముల



వేముల మంలంలోని కేకే కొటాల గ్రామం నందు పద్మావతి వయస్సు 54 సంవత్సరములు భర్త సుబ్బరాయుడు ఎనుములు మేపుకొనుటకు అదే గ్రామ సమీపంలో శీను పొలంలో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తలలో పగలకొట్టి చంపివేసి ఆమె శరీరంపై ఉన్న తాళిబొట్టు బంగారు గొలుసు మరియు చెవి కమ్మలు దొంగలించకపోయారని మృతురాలు పెద్దకూతురు గోగుల దివ్య భర్త వెంకట ప్రసాద్ వేముల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగినది ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేయడం జరిగినది విచారణ భాగంగా కడప జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో పులివెందల డీఎస్పీ ఆధ్వర్యంలో ఆర్కే ర్యాలీ సీఐ ఊలసలయ్య మరియు వేముల ఎస్సై ప్రవీణ్ కుమార్ బృందాలుగా ఏర్పడి ఆచూకి కొరకు విచారణ చేస్తుండగా ముద్దాయి సింగంశెట్టి రమేష్ తండ్రి సుబ్బరాయుడు కేకే కొటాల గ్రామం వేముల మండలం ముద్దాయి సింగంశెట్టి రమేష్ గురించి మరియు అతని కుటుంబ సభ్యుల గురించి మృతురాలు గ్రామమునందు అసభ్యంగా మరియు అవమానంగా మాట్లాడుతుండగా దానివలన ముద్దాయి రెండో పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా ఎవరు పిల్లను ఇవ్వడానికి ముందుకు రానందున ముద్దాయి మృతురాలను చంపాలని నిర్ణయించుకున్నారు రెండు రెండు 2025వ తేదీ ఉదయం మృతురాలు ఎనుముల మేపుకోవడానికి వెళ్లగా ముద్దాయి ఆమెను సుమారు 11:30 గంటలకు సమయంలో ఎనుముల మేపుకుంటుండగా ముద్దాయి చేతులకు ప్లాస్టిక్ గ్లాసులను ధరించుకొని తలపై దాడి చేసి చంపి ఆమెను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె ధరించిన ఆభరణాల కోసం చంపినారని అనుకొని విధముగా మెడలో ఉన్న బంగారు గొలుసు మరియు చెవి కమ్మలు లాక్కొని తప్పించుకొని తిరుగుతున్నాడు ఈ దినము ఆర్కే వ్యాలీ సీఐ వేముల ఎస్సై ముద్దాయి సింగంశెట్టి రమేష్ ను అతని వద్ద నుండి మృతురాలు ముతురాజు నుండి దొంగలించబడిన బంగారు గొలుసు మరియు కమ్మలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపడం జరిగింది

## తల్లి అస్థికలను గంగలో కలిపిన ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ఇటీవల మరణించిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తల్లి దివంగత రాచమల్లు మునిరత్నమ్మ అస్థికలను బుధవారం మొదటగా పుష్పగిరి వద్ద గల పెన్నా నదిలో కలిపిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీశైలంలో మరియు కాశీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## నేడు గుండె సంబంధిత వైద్యులు రాక

ప్రజాభూమి, వేంపల్లె



నేడు గురువారం ప్రముఖ కార్డియాలజిస్ట్ వైద్యులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని హెూలీస్టిక్ హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి: సీఐ నరసింహులు

ప్రజాభూమి పులివెందుల టౌన్



ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి అని అర్బన్ సీఐ నరసింహులు అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని పాత బస్టాండ్ పలు ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించి రికార్డులు, లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు వాహనాలకు సంబంధించి రికార్డులను తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. అలాగే రోడ్డును ఆక్రమించుకొని దుకాణాలు ఏర్పాటు చేసిన వారిని హెచ్చరించారు.

## 60 యూనిట్లకు ? 604 దరఖాస్తులా !!సబ్సిడీ లోన్లు అర్హులకు చేరువ చేరువయ్యేనా ?

### సౌకర్యాలు కలిపించని అధికారులు ఇబ్బందులు పడిన లబ్ధిదారులు


ప్రజాభూమి పులివెందుల టౌన్



రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన కులాలు ఆర్థికంగా వెనుకబడిన కులాల ప్రజలకు సబ్సిడీతో బీసీ కార్పొరేషన్ రుణాలు అందజేసేందుకు శ్రీకారం చుట్టింది. పులివెందులకు లోన్ లకు యూనిట్లకు సంబంధించి 60 యూనిట్ల గాను 604 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. యూనిట్లువివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న నేపథ్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మెప్మా, బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు దరఖాస్తుదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు రావడంతో మున్సిపల్ కార్యాలయము లబ్ధిదారులతో కిటకిటలాడింది అయితే మెప్మా అధికారులు ఇంటర్వ్యూలను ఆలస్యంగా ప్రారంభించడంతో పాటు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణం. తాగేందుకు గుక్కెడు నీరు ఇవ్వండి గొంతు ఆడక పోతుంది అని మహాప్రభో అని బ్రతిమలాడిన చుక్క నీరు ఇచ్చేవారు కరువయ్యారు. దీనికి తోడు ఫ్యాన్లు తిరగకపోవడంతో ఉక్కపోతతో మహిళలు ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో అధికారులు పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు 60 యూనిట్లు ఉండగా 604 మంది దరఖాస్తు చేసుకోవడంతో తమకు సబ్సిడీ లోన్లు అందుతాయా? లేదా? అని ప్రజలు అయోమయంలో పడ్డారు. ఇదిలా ఉంటే కొందరు నాయకులు తమ ఆప్తుల దరఖాస్తులను అధికారులకు అందజేసి తాము అందించిన దరఖాస్తుదారులకు లోన్ మంజూరు చేయాలని హుకుం జారీ చేశారని సమాచారం. దీన్ని పట్టి చూస్తే అర్హులకు సబ్సిడీ లోన్లు చేరువ అయితాయో లేవో వేచి చూడాల్సిందే.

## ఎన్ సి డి సర్వే త్వరగా పూర్తి చేయాలి డాక్టర్ నాగార్జున

ప్రజాభూమి ముద్దనూరు



ఎన్ సి డి సర్వే త్వరగా పూర్తి చేయాలని ప్రాథమిక ఆరోగ్యము డాక్టర్ నాగార్జున పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోని సిబ్బంది తమ పరిధిలో ఉన్న మహిళల బ్రెస్ట్ క్యాన్సర్ ను, అలాగే టీ బి ఎన్ సి డి సర్వే తదితర క్యాన్సర్ ప్రభావిత రోగాలను త్వరగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిహెచ్ఓ శ్రీనివాసరెడ్డి ఏఎన్ఎం లు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన రెండు ఎకరాల మామిడి తోపు

## మూడు లక్షలు ఆస్తి నష్టం.



ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని పులమతి గ్రామ సమీపంలో సాకమ్మ అనే మహిళా రైతుకు చెందిన మామిడి తోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో దాదాపు 3 లక్షల పైబడి నష్టం వాటిలినట్టు ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి దూరంగా ఉన్న మామిడి తోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు ఆమె తెలిపారు. నాలుగు ఎకరాల పొలంలో వేసిన మామిడి చెట్లు రెండు ఎకరాలు మామిడి చెట్ల తో పాటు డ్రిప్ పరికరాలు కూడా కాలి బూడిద అయినట్లు రైతు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది పంట చేతికందే సమయంలో మామిడి చెట్లు కాలిపోవడం రైతు కన్నీరు మున్నీరు గా విలపించారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకువెళ్తానని రైతు సాకమ్మ తెలిపారు.

# ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

ప్రజాభూమి ,లేపాక్షి



మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు నిర్వహకులు శ్రీనివాసులు ప్రజలను కోరారు. నాలుగు రోజులపాటు పాఠశాలలో ఆధార్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ వరకు ఆధార్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపులో నూతన ఆధార్ కార్డు, ఆధార్ కార్డు అప్డేట్, ఫోన్ నెంబర్ల మార్పు, అడ్రస్, పేరు మార్పు తదితర ఆధార్ కార్డులకు సంబంధించిన మార్పులన్నింటిని చేసుకోవచ్చన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు ఆధార్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత వాసులు ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు నిర్వాహకులు శ్రీనివాసులు పేర్కొన్నారు.

# ఎపియూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా వార్త ప్రకాష్




ప్రజాభూమి,హిందూపురం

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా సీనియర్ పాత్రికేయుడు... వార్త ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర కమిటీ బుధవారం ప్రకటన విడుదల చేసింది . దాదాపు 28 ఏళ్లుగా పాత్రికేయునిగా పనిచేస్తున్నాడు. హిందూపురం వార్త స్టాప్ రిపోర్టర్ గా ఎన్నో ఏళ్ల పాటు పనిచేస్తున్న ప్రకాష్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎంపిక కావడం పట్ల హిందూపురం ప్రెస్ క్లబ్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది

# కొట్నూరులో లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట

## -హాజరైన మున్సిపల్ చైర్మన్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలో కొట్నూరు లో నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. తెల్లవారు జాము నుండి దేవాలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. మూలవిరాట్ ను వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప తదితర టిడిపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్, తదితరులను ఘనంగా సన్మానించారు. మహా మంగళారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధులు సిరివరం ఆదినారాయణ రావు జయంతి వేడుకలు

ప్రజా భూమి, లేపాక్షి

లేపాక్షి మండల పరిధిలోని సిరివరం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు సిరివరం ఆదినారాయణ రావు 125వ జన్మదిన వేడుకలను కోడి రంగనాథ స్వామి ఆలయ మేనేజింగ్ ట్రస్టీ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సిరి వరం జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల దినోత్సవం లో భాగంగా ఆదినారాయణ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి సిరివరం వెంకట కృష్ణప్ప మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రవి శంకర్ ఆధ్వర్యంలోజరిగిన సమావేశంలో రామచంద్రరావు మాట్లాడుతూ, తమ కుటుంబం విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. అదేవిధంగా సిరివరం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. దశల వారీ ఉద్యమంలో భాగంగా బుధవారం ఎఐటియూసి ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు ఎమ్మెల్యే బాలకృష్ణ ఇంటి ముందు ఆందోళన చేసి, బాలయ్య పీఏ శ్రీనివాస్ రావుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పురపాలక సంఘంలో శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అమలు చేస్తున్న ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అయితే ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా వారికి వేతనాలు నేరుగా పురపాలక సంఘమే అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ సమయంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆ సమయంలో తాము చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే బాలకృష్ణ సైతం దీక్షా శిబిరంకు వచ్చి ఆందోళనకు మద్దతు పలికి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని నాడు ప్రభుత్వనికి డిమాండ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రభుత్వం చేసిన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచాలన్నారు. శానిటేషన్, ఇంజనీరింగ్ కార్మికులకు, ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. విస్తరించిన పట్టణం, పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. గత ఏడాది నుంచి మరణించిన, విశ్రాంతి పొందిన కార్మికుల స్థానంలో కారుణ్య నియమకాల పద్ధతిలో వారి కుటుంబ సభ్యులతో వాటిని భర్తీ చేయాలని కోరారు. పురపాలక సంఘాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న కార్మికులందరికి ఇంటి స్థలాలను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన శ్రీనివాసరావు సమస్యలను బాలకృష్ణ ద్వారా ప్రభుత్వానికి వివరించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియూసి నాయకులు డి. బాబు, సిపిఐ జాయింట్ సెక్రెటరీ ఇస్మాయిల్, ఇంజనీరింగ్ యూనియన్ నా యకులు అఖిల్, రాజు, రంజాని, నరేష్, సుబ్రహ్మణ్యం, నందీష్ కుమార్, నౌషాద్, నవీన్ కుమార్, వెంకటేష్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి -విద్యార్థి సంఘాల డిమాండ్

## -తరగతులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు- ఎంఈఓ గంగప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు సైతం తీసుకోకుండా పట్టణంలోని డిబి కాలనీలో భాష్యం పాఠశాల యాజమాన్యం తరగతులను నిర్వహిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్ర శేఖర్ రెడ్డిలు ఎంఈఓ కార్యాలయం ముందు ఆందో ళన చేపట్టారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, చదువును వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ నుంచి కనీస అనుమతులు తీసుకోకుండా తరగతులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోపిడీ చేస్తున్నరని మండిపడ్డారు. ఈ విషయాలు విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు చేపట్టడం లేదన్నారు. వెంటనే ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ విషయంపై ఎంఈఓ గంగప్పకు వినతిని అందించారు. దీనిపై స్పందించిన ఎంఈఓ గంగప్ప వెంటనే భాష్యం పాఠశాలను సందర్శించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఎల్ కేజీ, యూకేజీ తరగతులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వెంటనే ఆయా విద్యార్థుల తల్లిదండ్రులను సమాచారం అందించి, వారిని ఇంటికి పంపించాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా తరగతులను నిర్వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ, విద్యార్థి సంఘ నాయకుల సమక్షంలో ప్రిన్సిపాల్ కు నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి పట్టణంలో ఇదే విధంగానే ప్లే స్కూల్ పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారని ఎంఈఓ కు తెలిపారు. ప్లే స్కూల్ నిర్వహిస్తున్న పాఠ శాలలను తనిఖీలు చేసి అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంఈఓ గంగప్ప పట్టణ వ్యాప్తంగా ప్లే స్కూల్ నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలను తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని వాటి పైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు హుస్సేన్, విశ్వనాథ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

## -ఎంఆర్పీ ధరలను అతిక్రమించి విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

## -తూనికలు, కొలతల రాయలసీమ రీజియన్ జాయింట్ కంట్రోలర్ గోపి కృష్ణారెడ్డి



ప్రజాభూమి,హిందూపురం టౌన్

వ్యాపారులు తూకాలు, కొలతల్లో మోసం చేయడంతో పాటు ఎంఆర్పీ ధరలను అతిక్రమించి వ్యాపారాలు చేస్తే అట్టి వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తూనికలు, కొలతల, రాయలసీను రీజియన్ జాయింట్ కంట్రోలర్ గోపి క్రిష్ణా రెడ్డి పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం హిందూపురం తూనికలు, కొలతల కార్యాలయాన్ని తనిఖీచేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో వ్యాపారులు 250 గ్రాములు, 500 గ్రాములు, 7500 గ్రాములు , 1కిలో చొప్పున ప్యాక్ చేసి పాకెట్ రూపంలో అమ్మకాలు చేసేవారన్నారు. అయితే కరోన తర్వాత ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిందన్నారు. దీంతో ప్రభుత్వం నిబంధనలను సడలించిందని, 100 గ్రాములు సైతం పాకెట్ చేసి అమ్మకాలు చేయిస్తున్నారని తెలిపారు. అయితే ప్యాకెట్ తయారు చేసిన అనంతరం ప్యాకింగ్ పాకెట్లపై తప్పని సరిగా పాకెట్ తూకం, ధర, ఎక్కడ తయారు చేశారు, అమ్మకం ధర తప్పని సరిగా ఉండాలన్నారు. అలా ముద్రించకుండా అమ్మకాలు చేస్తే వారిపై కేసులను నమోదు చేస్తామన్నారు. ఎలక్ట్రానిక్ స్కేళ్లలో వేసే తూకాల్లో మోసానికి పాల్పడే వ్యాపారులపై కేసులు తప్పవన్నారు. ప్రధానంగా పెట్రోల్ బంకుల్లో పెట్రో, డిజిల్ కొలతల్లో తేడా రావడం, ప్రభుత్వ చౌక దుకాణాల్లో డీలర్లు తక్కువ తూకాలు ఇస్తున్నారని ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై పరిశీలన చేస్తే తమకు ఇచ్చే గోడన్ లో తక్కువ తూకాలు ఇస్తున్నట్లు ఆయా నిర్వాహకులు పేర్కొంటున్నట్లు చెప్పారు. దానిపై సైతం దృష్టి సారించామన్నారు. ఇక సూపర్ మార్కెట్, మోర్, డీ మార్టు తదితర షాపులపై ప్రత్యేక నిఘా ఉంచామమన్నారు. ప్రధానంగా హిందూపురం వ్యవసాయ మార్కెట్ లో తూకాల్లో వాడుతున్న స్కేళ్ల, తూకపు రాళ్లు, ఎలెక్ట్రానిక్ మిషన్స్ విడతల వారీ తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. తన సర్కిల్ పరిధిలో 20 మంది ఇన్స్ పెక్టర్ కార్యాలయాలు ఉన్నాయని, కర్నూలు రీజియన్ పరిధిలో తూనికలు, కొలతల కేసులు 1728 కాగా, కాంపౌండింగ్ జనులు 2376 నమోదు చేసి, ముద్ర రుసుములు రూ.6, 90కోట్లు, కాంఫౌండింగ్ ఫీజు రూ.3.78 కోట్లు వసూలు చేయడం జరుగుతుందన్నారు. రీజియన్ పరిధిలో 5 చోట్ల ఇన్స్ పెక్టర్ కార్యాలయాల్లో 30 శాతం సిబ్బంది ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఎక్కడైనా తూకాల్లో, కొలతల్లో మోసాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.

# క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించడంలో అధికారులు తీవ్ర విఫలం

## అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి

## ఎన్టీఆర్ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించండి

## బాబా శతజయంతి ఉత్సవాలకు నాటికి అత్యంత సుందరీకరణ పట్టణంగా పుట్టపర్తి నీ తయారుచేయాలి

## ప్రభుత్వ 20 సూత్రాల కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి.




ప్రజా భూమి, పుట్టపర్తి :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించడం లేదని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ అధికారులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చేతన్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వ 20 సూత్రాల కమిటీ రాష్ట్ర చైర్మన్ లంక దినకర్ అధ్యక్షతన జిల్లా అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, వీటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సక్రమంగా అందే విధంగా స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రభుత్వ అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా కొత్తచెరువు మండల కేంద్రము లో ఎన్టీఆర్ కాలనీలో నివాసమున్న పేదలకు సరైన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుపోయారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వీటికి శాశ్వత నివారణ కోసం అండర్ డ్రైనేజీ నిర్మాణమే పరిష్కార మార్గమని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో త్రాగునీటి శాశ్వత పరిష్కారానికి గత టిడిపి హయంలో 138 కోట్లతో మంజూరైన సమగ్ర త్రాగునీటి పథకాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగ నిర్వహించే అవకాశం ఉందని దేశ విదేశాల నుంచి పది లక్షల మంది భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని ఎమ్మెల్యే గుర్తు చేశారు అందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు ఇప్పటినుంచే ఆయా శాఖల జిల్లా అధికారులు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కోరారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రాంతాన్ని అత్యంత సుందరీ కరణ నగరంగా తీర్చిదిద్దే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చేలా జిల్లా అధికారులు తగిన నివేదికలు ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. టూరిజం సర్క్యూట్ లో భాగంగా ప్రసాద్ స్కీం కింద 6 కోట్లతో చిత్రవతి నది సుందరీకరణ తోపాటు విద్యుత్ దీపా కలంకరణ చేపట్టే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు ఎమ్మెల్యే గుర్తు చేశారు .ఈ నిధులను సకాలంలో మంజూరు చేసి బాబా శతజయంతోత్సవాలను అత్యంత వైభవంగా ప్రభుత్వం నిర్వహించేలా చూడాలని కోరారు. చిత్రావతి నదీ పరివాహక ప్రాంతాల్లో చుట్టుపక్కల గట్లను పటిష్టం చేస్తూ నది ఇరువైపులా స్నానపు గాట్లను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించిన అంశాలు ఎంతో ముఖ్యమైనవని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పళ్ళు జరిగాయల చూస్తామనీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677